వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 26, జనవరి 2026 16 పేజీలు




# భక్తుల మెప్పు పొందిన ఇప్పపువ్వు లడ్డు

## మేడారం జాతరలో తొలిసారి ప్రత్యేక విక్రయం

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా

6లో...



మంత్రి సీతక్క.

చిలకలగుట్ట, ట్రైబల్ మ్యూజియం సందర్శన

భక్తులకు లోటుపాట్లు లేకుండా చర్యలు

# జాతరలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాతవార్త :** సమ్మక్క సారలమ్మ మహా జాతర సమీపిస్తున్న నేపథ్యంలో మేడారంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి మేడారం పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.

ఇందులో భాగంగా చిలకలగుట్ట ప్రాంతాన్ని సందర్శించి అక్కడ భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించి, అక్కడ చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మద్యం సేవించి జంపన్న

6లో...

# మహనీయుల త్యాగాల కీర్తిపతాకం



2 లో..

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

దేశం పుట్టింది మొదలు స్వదేశంలో, రాజులు రాజ్యాల పాలనలో ప్రజలు సుబిక్షంగా విలసిల్లినా, అ తధనంతర పరిణామాల్లో ఏర్పడ్డ సంస్థానాలకు తోడు ఎన్నో విదేశీ దండయాత్రపోరాటాలతో అసువులు బాసిన నాటి రాజుల కాలం ముగింపుతో నవాబులు, దొరలు, గాడీల,విదేశీయుల కర్కశత్వ పాలనతో నాటి ప్రజలు నెత్తిన బానిస పొద్దు పొడవంతో,ఆకలి కేకలతో అలమటిస్తూ పీనుగలెత్తిన దుర్వస్థ సమాజంపై నాటి మహనీయులు నడుం బిగించి స్వతంత్ర పోరాటమెత్తి, ప్రాణ త్యాగాలు అర్పిస్తూనే మరణమా... స్వాతంత్రమా అనే పంధాతో ముందుకు సాగి స్వతంత్ర భారత

"గణతంత్ర" భారతదేశం..

నేడు 77వ రిపబ్లిక్ డే వేడుకలకు యావత్ దేశం ముస్తాబు..

వికసిత భారత్ అభివృద్ధికి మొక్కవోని కార్యకృషి...

వేళ్ళూనుతున్న లంచావినీతి

దేశ సంపదంతా సంపన్నుల పిడికిళ్లలో....

స్వతంత్ర దేశంలో నేటికీ తాండవిస్తున్న విస్తుగొలిపే ఆకలి కేకలు...

## మేడారం జాతరలో ఏఐ సాంకేతిక భద్రతా ఏర్పాట్లు






## మహనీయుల త్యాగాల కీర్తిపతాకం

### (మొదటి పేజీ తరువాయి..)

దేశాన్ని సాధించి పెట్టిన నాటి మహనీయుల పోరాట కీర్తి ఘనత అజరామమే.. అట్టి నేడు స్వేచ్ఛా వాయువులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మేధావులు సారథ్యంలో, ప్రపంచంలోనే అతిపెద్దదైన భారత రాజ్యాంగాన్ని సొంతంగా రూపొందించి, 1950 జనవరి 26న అధికారికంగా భారత శాసనంగా ఆమోదించుకొని ప్రత్యేక పరిపాలనకు పునాదులద్దినారు. దీనితో మనదేశం పరిపూర్ణంగా స్వేచ్ఛ, సమానత్వం, సార్వభౌమ, సామ్యవాద, లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా విరాజిల్లుతూ పేదరికం లేని విరక్షత భారత్ లక్ష్య సాధనగా ప్రభుత్వాలు అభివృద్ధికి పురోభివృద్ధి బాటలు పడుతూ.. నేడు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు యావత్ దేశ ప్రజలు జరుపుకోవడం సంగర్వసంతోషమే... అట్టి పండుగలో దేశ ప్రజలమైన మనమందరం కూడా పాలి భాగస్తులమై, మహనీయులకు ఘన నివాళులర్పించి, జాతీయ జండాకు వందనం సమర్పించడం మన భాద్యత.

**వికసిత భారత్ లక్ష్యంగా మొక్కవోని కార్యాకృషి...**

భారతదేశానికి స్వాతంత్రం సాధించుకున్న నాటినుండి నేటి వరకు ఆయా ప్రభుత్వాల పాలకులు అకుంఠిత దీక్షతో పేదరికం లేని సమాజాన్ని నిర్మించాలని లక్ష్యంగా ముందుకు సాగుతూ, అభివృద్ధి, సంక్షేమ, పథకాల ద్వారా ప్రజలకు మెరుగైన జీవన వసతులు కల్పించేలా బహుళ ప్రాయోజిత కార్యక్రమాలు చేపడుతూ పేదరికం చాలావరకు తగ్గించడంలో మొక్కవోని కార్యాకృషి వహించిన ఘనత ప్రపంచానికి ఆదర్శపాఠం..

**వేళ్ళూనుకుంటున్న అవినీతి....**

మహనీయుల త్యాగాలతో ఏర్పడ్డ ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో కలెక్టర్ మొదలుకొని అటెండర్ ఉద్యోగి వరకూ..? కొందరు ప్రబుద్ధులు అవినీతి లంచావతారులుగా ఏర్పడి దేశ సంపదను అందిన కాడికి దోచుకుంటూ, పోగేసిన నల్లధనాన్ని దేశవిదేశాల బ్యాంకులు, స్విస్ బ్యాంకుల్లో గుట్టు చప్పుడు కాకుండా దాచి ప్రజాభివృద్ధికి కంటకకుంటుగా మారిందనడంలో అతిశయోక్తి కాదనడానికి సాక్షాత్తు ప్రధాని మోడీనే ఎన్నికల మేనిఫెస్టోలో విదేశాల్లో ఉన్న వేల కోట్ల నల్లధనాన్ని భారత్కు రప్పించి ప్రజలకు పంచుతామనే హామీ ఇచ్చిన మాట తెలిసిందే కాగా.. కాగా ఆ దిశగా ప్రభుత్వాలు ముందడుగు వేయకపోవడం వెనుక అంతర్యం ప్రజలకు తెలవాల్సి ఉంది. అందుకు మరో నిదర్శనమే గత 20242025వ సంవత్సరంలో, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వారు ఇచ్చిన నివేదిక ప్రకారం ఆయా అవినీతి దర్యాప్తు సంస్థలైన..సిబిఐ 807, ఏసీబీ 502, ఈడి775 మందిని పలు అవినీతి ఆరోపణల కేసుల్లో పట్టొకొని దర్యాప్తు చేపడుతుండగా, ఇటు ఒక్క తెలంగాణ రాష్ట్రంలో గత 2025లో 199మందిని పట్టుకొని దర్యాప్తు చేయడం గమనార్హం కాగా ఇది 2023తో పోల్చుకుంటే 60శాతం పెరిగిందని కణంకాల మాట. కాగా ఇట్టి అవినీతి అత్యధికముగా రెవిన్యూ, నీటిపారుదల శాఖల్లోనే అవినీతి కేసులు కావడం గమనార్హం.. కాగా ఇట్టి అవినీతిపై ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా కూడా అవినీతి మూకలకు జంకు బెంకు లేకపోవడం వెనుక ఆంతర్యం ప్రభుత్వాల ఉదాసీనత, భాద్యతను ప్రశ్నిస్తుందనేది వాస్తవం..

**దేశంలో నేటికీ విస్తుగొలుపేలా ఆకలి కేకలు...**

నేడు 77 ఏళ్ల స్వాతంత్ర దేశంలో పూర్వంతో పోలిస్తే దేశంలో నేటికీ ఆకలి కేకలు తగ్గినా కూడా అదే నాటి విస్తు గొలుపే ఆకలి కేకలు నేటికీ దేశంలో అనేక చోట్ల తాండవిస్తూ ఉండడం కొసమెరుపు. దీనికి గల ప్రధాన కారణం ఆర్థిక వెనుకబాటు, సరైన విద్య, వైద్య, మౌలిక సదుపాయాలు లేకపోవడం దేశ సంపద అందరకు సమానంగా అందేలా చూడడంలో ప్రభుత్వాలు ముందుకు పోవడంలో వెనుకబడడమే ప్రధాన కారణం. కాగా నేటి గణతంత్ర భారతదేశంలో మహనీయులు కలలుగన్న భారతీయ బిడ్డలంగా బాధ్యతతో ముందడుగు వేసి పేదరికం లేని సమాజాన్ని నిర్మించడానికి ముందుకు వచ్చి అట్టికాలను సహకారం చేసి ప్రపంచ ఖ్యాతిగా భారత్ ను నేలపడంలో కృషి చేయాలని ప్రజల తరుపున మహనీయులకాంక్ష...



## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

### అదనపు కలెక్టర్

ప్రభాతవార్త, ఖమ్మం రూరల్ ః


ఓటు హక్కు అనేది రాజ్యాంగము కల్పించిన వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి అన్నారు. జాతీయ ఓటు హక్కు దినోత్సవం సందర్భంగా ఆదివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని కెజీబివి పాఠశాలలో పరిధిలోని జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు వినియోగంపై అవగహన కల్పించారు. అనంతరం అధికారులు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు ఓటు హక్కు ను దుర్వినియోగం చేసుకోకుండా సరియైన అవగాహనతో ప్రజాస్వామ్యాన్ని నిర్మించుకోవా లన్నారు. 18 ఏండ్లు నిండిన, యువతి యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. విద్యార్థులతో అధికారులతో, నాయకులతో కలిసి ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. మానవహారము నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్లు రవీందర్, సంపత్, ఆర్ ఐలు ప్రసాద్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో "దుమ్ము" లేస్తుంది

**భద్రాచలం !! చర్ల ప్రధాన రహదారిపై దుమ్మి ధూళితో చుక్కలు చూస్తున్న వాహనదారులు**

**రహదారిపై ప్రళయాన్ని సృష్టిస్తున్న ఇసుక లారీలు**

**దుమ్మి ధూళితో ఆసుపత్రి పాలవుతున్న ప్రజలు**





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త**

భద్రాచలం ఏజెన్సీలోని ఇటువంటి ప్రళయాన్ని ఇసుక లారీల బీభత్సాన్ని వాహనదారులు మునుపెన్నడు చూడలేదు ఇసుక లారీల వల్ల పట్టపగలే వాహనదారులు చుక్కలను చూస్తున్నారు భద్రాచలం చర్ల ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా తయారయింది విపరీతంగా రహదారిపై తిరుగుతున్న ఇసుక లారీల వల్ల దుమ్మి ధూళి చెలరేగడంతో వాహనదారులు ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు దుమ్ముగూడెం లక్ష్మీ ‌ ‌ ‌ ‌ ‌ ‌ ‌ ‌ మ్నగరం గ్రామాల వద్ద ప్రధాన రహదారి మొత్తం దుమ్మి ధూళితో పట్టపగలే చీకటిని తలపిస్తుంది ప్రభుత్వ ఉన్నతాధికారులు గాని ప్రజా ప్రతినిధులు గాని ప్రజల బాధను గాలికి వదిలేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇకపోతే ఆర్ అండ్ బి శాఖ అసలు ఉందా లేదా అనే సమస్య తలెత్తుతుంది ముఖ్యంగా భద్రాచలం నుండి పర్ణశాల వరకు రహదారి అతి దారుణంగా తయారయింది గతంలో ప్రజలు చేసిన ఆందోళనకి కన్నీరు తుడుపుగా అక్కడక్కడ వెట్ మిక్స్ తో ప్యాచ్ వర్క్ చేసినా మరల గోతులు యథాస్థితికి చేరుకున్నాయి సుమారు 40 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చేసిన పనులు బూడిదలో పోసిన పన్నీరులా మారింది ప్రధాన రహదారి పైకి వాహనాలు ఎక్కాలంటేనే భయం వేస్తోంది ఇకపోతే దుమ్ముగూడెం మండలం నుండి భద్రాచలం వెళ్లి రావాలంటే తిరిగి ఇంటికి చేరుకునే వరకు గ్యారెంటీ లేదు ఇసుక లారీల అతివేగం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి పలు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి పలువురు ఆసుపత్రి పాలై ఆర్థికంగా చిదిగిపోతున్నారు లక్ష్మీ ‌ ‌ ‌ ‌ ‌ ‌ ‌ ‌ మ్నగరం దుమ్ముగూడెం గ్రామాల మధ్య సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారిపైకి భారీగా దుమ్ముధూళి పైకి ఎగిసి పడడంతో పట్ట పగలే వాహనదారులు లైట్లు వేసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది కనీసం ఆ రెండు కిలోమీటర్ల మేరకు రహదారిని మరమ్మతులు చేసి రోడ్డుపై ఉన్న దుమ్మి దూళిని తొలగించాలని వాహనదారులు అధికారులను కోరుతున్నారు

**ఆసుపత్రిపాలవుతున్న ప్రజలు..**

దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు నుండి లక్ష్మీ ‌ ‌ ‌ ‌ ‌ ‌ మ్నగరం వరకు రహదారిపై భారీగా దుమ్మి ధూళి ఎగిసిపడుతుండడంతో ఆ ప్రాంత ప్రజలు వాహనదారులు అనారోగ్యంతో ఆసుపత్రి పాలవుతున్నారు. ఇటీవల ములకపాడు గ్రామానికి చెందిన పలువురు దగ్గు జలుబుతో ఆసుపత్రికి వెళ్ళగా డస్ట్ వల్ల అనారోగ్యం పాలవుతున్నట్లు డాక్టర్లు వారికి చెబుతున్నారు వైద్య చికిత్సలు చేయించుకునేందుకు వేల రూపాయలు ఖర్చు పెట్టడంతో ఆర్థికంగా చిదిగిపోతున్నారు

**ఇసుక లారీలతో పలు ప్రమాదాలు..**

ఇసుక లారీలు రహదారిపై సృష్టిస్తున్న బీభత్సం అంతా ఇంతా కాదు అతివేగంతో సుమారు రోజుకి వందల లారీలు వెళ్లడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి మితిమీరిన వేగంతో అడ్డు అదుపు లేకుండా వెళ్తున్న లారీలు పలు వాహనాలను ఢీకొట్టిన సంఘటనలు ఉన్నాయి దీంతో పలువురి ప్రాణాలు గాలిలో కలిసిపోగా మరి కొంతమంది ఆసుపత్రిపాలై ఇంటివద్దె మంచాన పడ్డారు వాహనాల స్పీడ్ కు బ్రేకులు వేసే అధికారులు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయి

**ఇబ్బందులు పడుతున్న పర్ణశాల యాత్రికులు**

ఇదివరకు ఎన్నడూ లేని విధంగా భద్రాచలం చర్ల ప్రధాన రహదారిపై మితిమీరిన ఇసుక లారీలు వాహనాల వల్ల రహదారి గోతులు మయంగా ఉండడంతో దేశం నలుమూలల నుండి దుమ్ముగూడెం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలకు వచ్చే యాత్రికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు సుదూర ప్రాంతాల నుండి సులువుగా హాయిగా భద్రాచలం చేరుకుంటున్న యాత్రికులు భద్రాచలం నుండి పర్ణశాల వెళ్లాలంటే నరకాన్ని చూస్తున్నారు ఇకపై ఈ రహదారిపై రాకూడదనే నిర్ణయానికి వస్తున్నారు అంతలా వారి హృదయాలు బాధపడుతున్నాయి అంటే ఈ రహదారి ఏ దుస్థితిలో ఉందో అర్థమవుతుంది

**ఇసుక లారీల వల్లే రహదారి శిథిలావస్థకు**

కేవలం ఇసుక లారీలు అధిక లోడుతో ఈ రహదారిపై వెళ్లడం వల్లే భద్రాచలం చర్ల రహదారికి ఈ దుస్థితి ఏర్పడింది మేడారం జాతర సందర్భంగా ఇసుక లారీలను ఏటూరు నాగారం వైపు కు అధికారులు అనుమతించకపోవడంతో వెంకటాపురం నుండి వందలాది ఇసుక లారీలు మొత్తం భద్రాచలం వైపుకు వస్తున్నాయి దీంతో కొద్దో గొప్పో మంచిగా ఉన్న రహదారి కూడా శిథిలావస్థకు చేరుకొని గోతుల మయంగా మారింది

**కలెక్టర్ గారు దృష్టి సారించండి...**

ఈ ప్రాంత ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న రహదారి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని పలువురు వాహనదారులు ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు ప్రజల బాగోగులు పట్టించుకునే ఉన్నతాధికారిగా ఈ రహదారి మరమ్మత్తులకు చొరవ చూపాలని ముఖ్యంగా దుమ్ముగూడెం నుండి లక్ష్మీ ‌ ‌ ‌ ‌ ‌ ‌ మ్నగరం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేరకు నూతన రహదారిని నిర్మించి వాహనదారులకు కొద్దిగయినా ఉపసమనాన్ని ఇవ్వాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నారు

## ఓటుహక్కును తప్పకుండా వినియోగించుకోవాలి



**బచ్చన్నపేట, జనవరి 25 ప్రభాతవార్త :**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు విలువైనదని, తప్పనిసరిగా వినియోగించుకోవాలని తహసీల్దార్ హుస్సేన్ అన్నారు. 16వ నేషనల్ ఓటర్స్‌డే సందర్భంగా ఆదివారం బచన్నపేట పోలింగ్‌స్టేషన్లలో తహసీల్దార్ ఆధ్వర్యంలో రంగోలి, ముగ్గుల పోటీలు, ర్యాలీ, ఓటరు ప్రతిజ్ఞ చేపట్టారు. ఈపోటిల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించు కోవాలన్నారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు కావాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదిగా నిలుస్తోందన్నారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో నచ్చిన నాయకులను ఎన్నుకునే అవకాశం కేవలం ఓటుహక్కు ద్వారానే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓ కాసం సూర్యప్రకాష్, శ్రీనివాస్, బీఎల్ఓలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటరుగా నమోదు చేసుకోండి - ఎంఈఓ ఐలయ్య



**నర్మెట, జనవరి 25 ప్రభాతవార్త :**

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని 18ఏళ్ల నిండిన యువత తమపేరును నమోదు చేసుకోవాలని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థినితో ఆదివారం నర్మెట మండలకేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో ఎంఈవో ఐలయ్య పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కలాటి యాదయ్య, ఆర్ఐ సింగారపు సాయిబాబా, హెచ్ఎం కిష్టయ్య, వీఆర్ఏలు అబ్బయ్య, రాజు, ఐలయ్య, జిపిఓలు బాలరాజు, స్వప్న, రాములు, బిఎల్వోలు చిర్ర వెంకటరెడ్డి, శ్వేత, చంద్రకళ, శ్యామల, గిరిజన, బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## వీఎస్ఆర్ నగర్ గ్రామంలో శ్రమదానం



**బచ్చన్నపేట, జనవరి 25 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని వీఎస్ఆర్‌నగర్ గ్రామంలో శ్రమదానం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించడం జరిగిందని గ్రామసర్పంచ్ గోడుగు రేణుక కమలకర్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతీఒక్కరు స్వచ్ఛందంగా శ్రమదానం కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఇందులో గ్రామంలోని మహిళా సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు, గ్రామస్థులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంతోష, వార్డు సభ్యులు బోడ్డు యాదయ్య, చావన్ జైహింద్, చింతల శ్రీనివాస్, పుట్ట మహేష్, గోడుగు మహాలక్ష్మి, గ్రామస్థులు కాల్యాణం ధనుంజయ్, మోతే రాజు, చావన్ నరేష్, సనాది రామచంద్రం, బండి సంజీవరెడ్డి, మోతే శివాజీ, గోడుగు సాయి, గోడుగు నవీన్, గోడుగు సందీప్, కొమురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు నిర్భయంగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలి



**రఘునాథపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :**

దేశ భవిష్యత్తును మార్చగలిగే ఓటు హక్కును ప్రజలు నిర్భయంగా వినియోగించుకోని ప్రజాస్వామ్యంపట్ల నిబద్ధత కలిగిన నాయకున్ని ఎన్నుకోవాలని ఇన్చార్జి తహసీల్దార్ షాకీర్ అన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ఇన్‌చార్జి తహసీల్దార్ షాకీర్ ఆధ్వర్యంలో రెవిన్యూ, స్థానిక పంచాయతీ సిబ్బంది కలిసి మండలకేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ప్రాంగణంలోని అండర్ పాస్ వద్ద వారు భారతదేశ పౌరులమైన మేము అంటూ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛా యుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడ తామని, మతం, జాతి, కులం, వర్గం, భాష వంటి ఒత్తిడిలకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సిహెచ్.రవీందర్, ఆర్ఐ ఎన్.శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్లు విక్రమ్, రవీందర్, జిపిఓ శ్రీనివాస్, పంచాయతీ కారోబార్ అజ్మాత్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### మద్ది మేడారం జాతరకు పోటెత్తిన భక్తజనం



**నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త**

గత రెండు రోజుల నుండి నల్లబెల్లి మండలంలోని నాగరాజు పల్లె శివారు చింతలచెరువు మధ్య మేడారం జాతరకు పోటెత్తుతున్నారు.ఆదివారం మద్ది మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు అనేకమంది భక్తులు చేరుకున్నారు.వనదేవతలను దర్శించుకుని తమ మొక్కలను సమర్పించుకున్నారు.జాతర పూజారులు దురిశెట్టి నాగరాజు హరికృష్ణలు వన దేవతలకు, పగిడిద్దరాజు,జంపన్నలకు, ప్రత్యేక పూజలు నిర్వహించి. భక్తులకు( బంగారం) బెల్లం ప్రసాదాన్ని వితరణ చేశారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు జాతర చైర్మన్ పబ్బు రాజేష్‌తో పాటు సర్పంచ్ ఎరుకల లలిత రఘున, జాతర కమిటీ సభ్యులు, స్థానిక భక్తులతో పాటు సుదూరం నుండి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం




**దుగ్గొండి,జనవరి 25,ప్రభాతవార్త**

ఇటీవల దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామంలో ప్రమాదవశాత్తు చనిపోయిన కీ.శే.చెక్క రమేష్ దశదిన కర్మ కార్యక్రమానికి సేవాదళ్ సభ్యులు హాజరై నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకి 3000రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మహ్మదాపురం సర్పంచ్ గోగుల శ్రీనివాస్ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్తకొండ రవివర్మ,మహ్మదాపురం ఉప సర్పంచ్ ఎద్దు పద్మ రాజు,సీనియర్ నాయకులు గోగుల ప్రకాష్ రెడ్డి,నాచినపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మట్ట స్వామి యాదవ్,నర్సంపేట బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ,అఖేలి ప్రవీణ్,రెడ్డి సదయ్య,అశోక్,కుచన నాగరాజు,కోట నరేష్,పొన్నాల మైపాల్,వేములపెల్లి రమేష్,కాసర్ల మహేష్,పాలడుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

### లింగాపురంలో రెండు దుక్కిటేద్దులు మృతి

**చెన్నారావుపేట జనవరి 25 (ప్రభాతవార్త)**



చెరువులో పడి రెండు దుక్కెద్దులు మృతి చెందిన సంఘటన మండలంలోని లింగాపురం గ్రామంలో ఆదివారం సాయంత్రం స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన అమిరెడ్డి జనయ్య అనే రైతుకు చెందిన చెందిన రెండు ఎడ్లు పొద్దంతా పొలం పనులు చేసే అన్నారు సాయంత్రం ఇంటికి వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు గ్రామ సమీపంలోని ముత్యాలమ్మ కుంట చెరువులో పడ్డాయన్నారు వెంటనే స్థానికులు గమనించలేవు నీటిలో మునిగి చనిపోయాయన్నారు అన్నారు వీటి విలువ సుమారు ఒక లక్ష ఇరవై వేలు ఉంటుందన్నారు కాగా నిత్యం వ్యవసాయంలో పనికి ఉపయోగపడే రెండు ఎద్దులు మృతి చెందడంతో రైతు కుటుంబం కన్నీరు వినిపించింది నష్టపోయిన రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనది..

## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, అర్హత కలిగిన ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన 16వ జాతీయ ఓటరు దినోత్సవం



కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ..ఓటు హక్కు ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరచి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయగలరని పేర్కొన్నారు. యువత ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకొని ప్రతి ఎన్నికలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సందర్భంగా కొత్తగా నమోదైన ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు అందజేయడంతో పాటు, సీనియర్ సిటీజన్ ఓటరులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన బిఎల్ఓ, సూపర్ వైజర్లు చేంజ్, ఆపరేటర్లుకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఓటరు అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. అనంతరం ఓటు హక్కు నమోదు, వినియోగంపై ప్రతిజ్ఞ చేపించారు. తదుపరి విద్యార్థులచే ఓటు హక్కు అవగహనపై సైకిల్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, జిల్లా అధికారులు, ఎన్నికల విభాగ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యామనపల్లి కూడలి వద్ద స్పీడ్ బ్రేకర్లు కరువు..!

### -సమ్మక్క సారలమ్మ జాతర వాహనదారుల అతివేగంతో ప్రమాద భయం!

### -తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికుల డిమాండ్..



**మహాముత్తారం, జనవరి 25, ప్రభాతవార్త** మహాముత్తారం మండలం పరిధిలోని యామనపల్లి ప్రధాన కూడలి వద్ద ఇటీవల నిర్మించిన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మేడారం సమ్మక్క-సారాలమ్మ జాతరకు వెళ్లే వాహనదారులు, ఇతర ప్రయాణికులు ఈ మార్గంలో అధిక వేగంతో ప్రయాణిస్తున్నారు. కూడలి వద్ద స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో వాహనాలు వేగంగా వస్తున్నాయి. ఇది పాదచారులకు, ఇతర చిన్న వాహనదారులకు పెను ప్రమాదంగా మారింది. స్థానికుల కథనం ప్రకారం..ఇప్పటికే పలు ప్రమాదాలు తృటిలో తప్పించుకున్న సందర్భాలు ఉన్నాయి. ప్రసిద్ధ సమ్మక్క-సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో ఈ మార్గంలో వాహనాల రద్దీ మరింత పెరగనుంది. ఈ సమయంలోనైనా అధికారులు స్పందించి తక్షణమే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రాణ నష్టాన్ని నివారించడానికి, రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమైన అతివేగాన్ని నియంత్రించడానికి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు సంబంధిత రోడ్డు మరియు భవనాల శాఖ అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు. రోడ్డు వినియోగదారులలో వేగ వ్యత్యాసాలను తగ్గించడం ద్వారా వేగాన్ని నియంత్రించడానికి స్పీడ్ బ్రేకర్లు సాధారణంగా ఉపయోగపడతాయి. కావున యామనపల్లి కూడలి వద్ద శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా స్పీడ్ బ్రేకర్లు నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# కాటారం వార్త



# కాటారం ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు..

కాటారం, జనవరి 25, ప్రభాతవార్త







జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వ హించారు."నా ఓటు నా భారతం" అనే నినాదంతో వేడుకలను నిర్వ హించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించడం, ముఖ్యంగా 18 ఏళ్లు నిండిన యువతను ఓటర్లుగా నమోదు చేయించడం, వారిలో అవగాహన కల్పించడమే లక్ష ్యంగా ఈ కార్యక్రమం సాగింది. మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది కలిసి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, బాధ్యతాయుతంగా ఓటు వేస్తామని ప్రమాణం చేశారు. యువత, విద్యార్థుల ఆధ్వర్యంలో గ్రామాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. "ఓటు హక్కు వజ్రాయుధం" వంటి నినాదాలతో ఓటు వేయడం ప్రతి పౌరుడి ప్రాథమిక ధర్మమని చాటి చెప్పారు. కొత్తగా 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటర్ జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, ఏవైనా తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలని అధికారులు సూచించారు. కాటారం తహశీల్దార్ ఎం.నాగరాజు మాట్లాడుతూ.. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, ప్రతి ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారులు, బిఎల్ఓలు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు, స్థానిక నేతలు ఆత్మకూరి కుమార్ యాదవ్, గడ్డం కొమురయ్య, రెవెర్యూ సిబ్బది పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహణపై రెవెన్యూ, విద్యా, సమాచార అధికారులతో చాంబర్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు జనవరి26 2026 ఉదయం 9 గంటలకు జిల్లాలోని డా.బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుగనున్నాయని పేర్కొన్నారు. ఈ వేడుకలకు జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, అనధికారులు, ప్రజలు హాజరు కావాలని సూచించారు. కార్యక్రమాలు మినిట్ టు మినిట్ జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, డిపిఆర్వో శ్రీనివాస్, డీఈఓ ముద్రమల్ల రాజేందర్, కలెక్టరేట్ ఏఓ మురళీధర్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# సింగారంలో ఘనంగా ప్రభుత్వ చీరల పంపిణీ..

మహాముత్తారం, జనవరి 25, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని సింగారం గ్రామంలో ఆదివారం మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన చీరలను పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ బెల్లంకొండ సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు గ్రామంలోని అర్హులైన మహిళలందరికీ ఈ చీరలను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే ఈ పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. చీరల పంపిణీ పట్ల గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తిర్రి రమేష్, కోట రాజసమ్మయ్య, సిప తిర్రి స్వర్ణలత, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం..



**భూపాలపల్లి రూరల్, జనవరి 25, ప్రభాతవార్త** దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తి ఓటుకు ఉందని, ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును బాధ్యతా యుతంగా వినియోగించుకోవాలని జీపీఓ బండి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం భూపాలపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినులతో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..ఓటు అనేది ఒక శక్తివంతమైన సాధనమని, సార్వత్రిక వయోజన ఓటు హక్కు ద్వారా పౌరులు దేశ పాలనా ప్రక్రియలో భాగస్వాములు కావచ్చని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత అమూల్యమైనదని, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత ఎటువంటి ప్రలోభాలకు లోనుకాకుండా, నైతిక విలువలతో కూడిన ఓటింగ్ పద్ధతిని అనుసరించాలని ఆయన కోరారు. సమాజంలో మార్పు తీసుకురావడానికి ఓటు ఒక గొప్ప ఆయుధమని, భావి భారత పౌరులైన విద్యార్థినులు ఓటు ప్రాధాన్యతపై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. అనంతరం విద్యార్థినులందరితో కలిసి "ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతామని, నిర్భయంగా, కుల, మత, వర్గ భాషా భేదాలకు తావులేకుండా ఓటు వేస్తామని" ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈశ్వరీ, బీఎల్ఓ అనూష, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రామప్ప రామలింగేశ్వర స్వామి దర్శనానికి వేలాది మంది భక్తులు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :



మండలంలోని పాలంపేట గ్రామంలో గల యునెస్కో గుర్తింపు పొందిన ప్రముఖ శైవ క్షేత్రం రామప్ప దేవాలయానికి వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలతో పాటు మేడారం జాతర సమీపిస్తుండడంతో సమ్మక్క సారక్క భక్తుల తిరుగు ప్రయాణం భక్తులతో పాటు వేలాది మంది పర్యాటకులతో రామప్ప దేవాలయం కిటకిటలాడింది. అంతేకాకుండా వికారాబాద్ అడిషనల్ కలెక్టర్ హరీష్ చౌదరి మరియు జర్మనీ అమెరికాతో పాటు పలు దేశాలకు చెందిన పర్యాటకులు, భక్తులు, రామప్ప దేవాలయాన్ని దర్శించుకున్నారు. దేవాలయం పూజారులు హరీష్ శర్మ, ఉమా శంకర్, లు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించి భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు ఆలయ గైడ్ గోరంటల విజయ్ కుమార్ రామప్ప దేవాలయం లోని విశిష్టతను తెలియజేశారు. కాగా పర్యాటకుల వాహనాలతో రామప్ప పరిసర ప్రాంతాలు మొత్తం కిటకిటలాడాయి. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, దేవదాయ, పర్యాటక, టూరిస్ట్, పోలీసులు వారి సేవలను అందజేశారు.

# ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత..

### -మహాముత్తారంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**మహాముత్తారం, జనవరి 25, ప్రభాతవార్త** ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. దేశ పౌరుల్లో ముఖ్యంగా యువతలో ఓటు హక్కుపై అవగాహన కల్పించడం, ఎన్నికల ప్రక్రియలో వారి భాగస్వామ్యాన్ని పుంచడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బలమైన ప్రజాస్వామ్యం బాధ్యతాయుతమైన ఓటరు అనే సూత్రంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. కుల, మత, ప్రాంతీయ బేధాలకు తావులేకుండా, ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేసి దేశ భవిష్యత్తును నిర్మించడంలో భాగస్వాములు కావలాని ఎన్నికల సంఘం పిలుపినిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా మండలాల సిబ్బంది, సంబంధిత అధికారులు, బిఎల్ఓలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో పాలనలో ప్రజలకు మిగిలిన మోసం

**నర్సంపేట,జనవరి 25,ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమై, 25 నెలల పాలనలో ప్రజలకు అందాల్సిన హక్కులను బాకీ కార్డులుగా మార్చిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం ఆదివారం నర్సంపేట 10 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోస పూరిత 420 హామీలపై బాకీ కార్డులను ఇంటింటికీ పంపిణీ కార్యక్రమం నర్సంపేట నియోజకవర్గం కోఆర్డినేటర్ తక్కళ్ళపల్లి రవిందర్ రావు ప్రారంభోత్సవం చేశారు. 10 వ వార్డు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మాదాసు రవి ఆధ్వర్యంలో పట్టణ 10వ వార్డులో కాంగ్రెస్ బాకీ కార్డు కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాకపోవడంపై ప్రజలకు వివరించారు. మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, దివ్యాంగులు ప్రతి వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా బాకీలు పెట్టిందని తెలిపారు. మహిళలకు నెలకు రూ. 2,500 హామీ – 25 నెలలకు రూ. 62,500 బాకీ, దివ్యాంగులకు పెన్షన్ – 25 నెలలకు రూ. 50,000 బాకీ, పెళ్లి పథకంలో తులం బంగారం – ఇప్పటికీ బాకీ, విద్యార్థులకు స్కూటీ – ఇప్పటికీ బాకీ, రైతు భరోసా – ఎకరాకు రూ. 12,000 హామీ.. లక్ష రూపాయలు బాకీ, వరి రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ – రూ.50,000 బాకీ, రైతు కూలీలకు ఉపాధి హామీ – రూ.24,000 బాకీ, నిరుద్యోగులకు భృతి – రూ.1,00,000 బాకీ, ఆటో డ్రైవర్లకు సాయం – రూ.24,000 బాకీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల హక్కులను దోచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే నిలదీయాలి. మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించండి – మా బాకీలు ఎక్కడ? అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, ఎదురుబోయిన రామస్వామి, వలస సత్యనారాయణ, పసునూరి రమేష్, ఎదురబోయిన నవీన్ కుమార్, జక్క రవీందర్, పస్తం కృష్ణ, పస్తం రాము, మామిడాల భిక్షపతి, కొలిమెర్ల శ్యాంసుందర్, బండి సుదాకర్, నాగెశెట్టి వినీత్, రాళ్లబండి కార్తీక్, కక్కర్ల నితిన్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**నర్సంపేట,జనవరి 25,ప్రభాతవార్త**

మృతుడి కుటుంబానికి శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం చేశారు. నర్సంపేట పట్టణంలో కమలాపురం యందు కీర్తిశేషులు ముత్తినేని వీరన్న గతంలో మరణించగా ఆదివారం కుటుంబాన్ని పరామర్శించి శ్రీ ధర్మశాస్త్ర సేవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సేవ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో 1,60,000రూపాయలు విరాళంగా ఆర్థిక సహాయం మృతుని తల్లి, భార్య కుమారుడికి నగదు రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ పెద్దలు మాదారావు చంద్రశేఖరం ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరి కొండ మాధవ శంకర్, శ్రీ ధర్మశాస్త్ర సేవ కమిటీ అధ్యక్షులు శ్రీరాం కిరణ్ మాట్లాడుతూ 25 వ మండల పూజ మహోత్సవం కార్యక్రమం లో మాల ధరించి అన్నదాన ప్రసాద వితరణలో పనిచేసి మంచి సేవా దృక్పథం పొందినందు తన కుటుంబానికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని భావిస్తూ శ్రీధర్మశాస్త్ర సేవ మరియు ఆలయ కమిటీ భక్తుల విరాళాల సహకారంతో ఆర్థిక సహాయం చేసి కుటుంబానికి పూర్తి అండదండలుగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మాదారపుచంద్రశేఖరం ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్, అధ్యక్షులు సైఫా సురేష్, ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి, కోశాధికారి దొడ్డ రవీందర్, ఆర్గనైజర్ బండారుపల్లి చెంచారావు, శ్రీధర్మశాస్త్ర సేవా కమిటీ అధ్యక్షులు శ్రీరాం కిరణ్, ఉపాధ్యక్షులు ప్రతాపని శ్రీకాంత్, కోశాధికారి గండు నవీన్ ప్రధాన కార్యదర్శి మాలె రాజేష్, చకిలం సుప్రజా శ్రీకాంత్, చెకిలం కృష్ణమూర్తి, వజినేపెల్లి శ్రీనివాస్, పాలకుర్తి శ్రీనివాస్, అనంతుల రామనారాయణ, పబ్బ రమేష్, ఆకుల ప్రభాకర్, మిడిదొడ్డి బాబురావు, సంతోష్, క్రీ శివాజీ, గండు సుమన్, తేజ కన్నయ్య, ఆలయ మేనేజర్ దేశి రాము, గామస్తులు ముత్తిలేని వీరస్వామి, కంచర్ల వెంకన్న ముత్తినేని వెంకన్న, ముత్యం శ్రీను, ముత్తినేని శ్రీనివాస్, ముత్తినేని మధు, సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**నెక్కొండ,జనవరి 25,ప్రభాతవార్త**

పెద్దపల్లి పట్టణ కేంద్రంలో 24,25వార్డులో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ యొక్క శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని తక్షణమే వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోర్ కమిటీ సభ్యులు ఈదునూరి యాకయ్య అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు ఈదునూరి యాకూబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77



సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ దళితుల పైన వివక్ష పోలేదని అందుకే దళితుల అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి నీచమైన పనులకు ఒడిగాడుతున్నారని తక్షణమే అంబేద్కర్ పేరుగల శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కార్యదర్శి కొంగర సూర్యారావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వెనకపడ్డ జాతుల అభ్యున్నతి కోసం తన కుటుంబాన్ని దారపోసి అతి పెద్ద రాజ్యాంగాన్ని నిర్మించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరు గల శిల వలకను ధ్వంసం చేయడం శోచనీయమని భవిష్యత్తులో ఇలాంటి హేయనీయమైన చర్యలు పునరావృత్తం కాకుండా దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు, అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు దళిత కవి మందుల పరమాత్మ జన్ను రవి, ఎర్ర ప్రభాకర్, బొల్లెపల్లి శ్రావణ్, మాంకాల కిషన్ తదితరులు పాల్గొని నిరసన తెలిపారు.

# అందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి



**చెన్నారావుపేట, జనవరి 25, ప్రభాతవార్త**

గ్రామస్తులందరి సహకారం తోడ్పడుతూనే అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామ సర్పంచ్ భుక్యా బుజ్జి సురేష్ అన్నారు.. మండలంలో ని అక్కల్ చెడ గ్రామంలో గ్రామ సర్పంచ్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామస్తులు అధికారులు స్వచ్ఛందంగా పాల్గొని రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త చెదారం పిచ్చి మొక్కలను తొలగించారు.. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. చెత్త పేపర్లు కాగితాలను చెత్తబుట్టలో వేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి సహకరించాలని వారు కోరారు. రోడ్ల పైన చిత్తు కాగితాలు వేయకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పులిశేరు రాజేందర్, గ్రామ ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత, శ్రీను, మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్, గ్రామ కార్యదర్శి తిప్పని చేరాలు, గ్రామ లావుడ్యా వెంకన్న, కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు చిలుక రామక్క, సీనియర్ నాయకులు బోనగిరి సారయ్య, బాధవత్ పెద్ద వీరు, వీరు నాయక్, భద్రు, రాంసింగ్, చందర్, వీరు, వస్రాం, వీరు, భీమా, మల్లు, కిశోర్, సేవియా, వార్డు సభ్యులు ఒంటరి రాజు, తూటి రాణి, శ్రీను, శ్రీకాంత్, స్వరూప, వీరు, సురేష్, నవీన్, పద్మ, భీమ, యాదమ్మ, స్వామి, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ కయాజ్, తేజావత్ శివ, ఒంటరి అశోక్, శ్రీకాంత్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కల్చరల్ సెక్రటరీగా రాజేందర్



**చెన్నారావుపేట,జనవరి 25,ప్రభాతవార్త**

మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ వరంగల్ జిల్లా కల్చరల్ సెక్రటరీగా మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన పడిదం రాజేందర్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర సెక్రటరీ మల్లం రాజ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరిమిళ్ల సారంగం, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గొర్రె రమేష్. హన్మకొండ జిల్లా అధ్యక్షులు గద్దె నర్సయ్య చేతుల మీదుగా ఆదివారం నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఇలాంటి బాధ్యతలు ఇవ్వడం ఎంత సంతోషంగా ఉందన్నారు. తన ప్రతిభను గుర్తించి ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మాల విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అక్షర జ్ఞాన సమాజానికి పాటుపడతానని, మాల కులస్తులు ఐక్యతను చాటుకొని సంఘటితంగా ఉండాలన్నారు.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**దుగ్గొండి, జనవరి 25, ప్రభాతవార్త**

ప్రతి ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ కామిశెట్టి ప్రశాంత్ అన్నారు. మండల కేంద్రం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం పదవ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటరు యాదగిరి సమ్మయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ ఓటరుకు ఓటు హక్కు ఆయుదం లాంటిదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడు ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీవోలు రమేష్, విక్రమ్, బీఎల్వోలు శ్రీదేవి, సునిత, సరళ, వార్డు సభ్యుడు కక్కెర్ల ప్రమోద్, సునిత, సంపత్, అఖిల్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో ఓటరు తాళ్లపెల్లి పెంటయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కన్నం అలీమ, చిరంజీవి, ఉపసర్పంచ్ మహేష్, వార్డు మెంబర్ సంపత్, సంజీవరెడ్డి, కారోబార్ యాకయ్య, క్రాంతికుమార్, లైన్ మెన్ స్వామి, ఆశా కార్యకర్తలు శ్రీలత, రాజాబాబు, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యంగా పనిచేసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**నర్సంపేట,జనవరి 25,ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణంలోని అందరూ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి త్వరలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో నర్సంపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో వీరిని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయాలని 30 వార్డులలో 130 మందికి పైగా అభ్యర్థులు దరఖాస్తు చేశారని, టికెట్ వచ్చిన వారు, రాని వారు అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే విజయం సాధిస్తామని అన్నారు. అందరికీ టికెట్ ఇవ్వలేమని, టికెట్ రాని వారికి పార్టీ ఇతర అవకాశాలు కలిపిస్తుందని అన్నారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, 30 వార్డుల్లో గెలిచే ప్రయత్నం చేయాలని అన్నారు. అన్ని విధాల సర్వేలు, నివేదికలు తీసుకున్న తర్వాతనే టికెట్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు.

# జాతరలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

మంత్రి సీతక్క.
చిలకలగుట్ట, ట్రైబల్ మ్యూజియం సందర్శన.
భక్తులకు లోటుపాట్లు లేకుండా చర్యలు.





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త**. సమ్మక్క సారలమ్మ మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో మేడారంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి మేడారం పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా చిలకలగుట్ట ప్రాంతాన్ని సందర్శించి అక్కడ భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించి, అక్కడ చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మద్యం సేవించి జంపన్న వాగులోకి వెళ్లవద్దని భక్తులను సూచించారు. అలాగే మేడారం చేరుకున్న వెంటనే జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం అమ్మవార్ల దర్శనం చేసుకుని వంటావార్పు నిర్వహించుకోవాలని తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జాతర సమయంలో చిన్నపిల్లలు, వృద్ధులను ఒంటరిగా ఎక్కడికీ వదిలివేయకూడదని మంత్రి స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు అందరూ కలిసే ఉండాలని, ఎవరికైనా దారి తప్పితే వెంటనే సమీపంలోని పోలీసు సిబ్బందిని లేదా అధికారులను సంప్రదించాలని సూచించారు. జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, దర్శన సౌకర్యాలు వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భక్తుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ రేగ కళ్యాణి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల మెప్పు పొందిన ఇప్పపువ్వు లడ్డు

మేడారం జాతరలో తొలిసారి ప్రత్యేక విక్రయం.








**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ఖ్యాతిగాంచిన మేడారం మహా జాతరలో మంత్రి సీతక్క కృషితో తొలిసారిగా గిరిజన మహిళలు తయారుచేసిన ఇప్పపువ్వు లడ్డు భక్తులకు అందుబాటులోకి వచ్చింది. సహజ పోషకాలతో తయారైన ఈ లడ్డుకు భక్తుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. జనవరి 13వ తేదీన మేడారం జాతర వేదికగా లడ్డు విక్రయ స్టాల్స్ ప్రారంభమయ్యాయి. జాతర పరిసర ప్రాంతాల్లో మొత్తం పది స్టాల్స్ ఏర్పాటు చేయగా, ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు సుమారు రూ.3 లక్షల మేర వ్యాపారం జరిగినట్లు నిర్వాహకులు వెల్లడించారు. గిరిజన మహిళల చేతుల మీదుగా తయారీ సమ్మక్క సారలమ్మ మహిళా రైతు ఉత్పత్తుల సంఘం ఆధ్వర్యంలో గిరిజన మహిళలు సంప్రదాయ పద్ధతుల్లో ఈ లడ్డులను తయారు చేస్తున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక యూనిట్‌లో ఉత్పత్తి జరుగుతోంది. ఈసం మంగవేణి, ఇర్ప మంజుల, ఇర్ప మోనిక, ఈసం సాంబలక్ష్మి, ఈసం వరలక్ష్మి తదితర మహిళలు ఈ సంఘాన్ని నడుపుతున్నారు. ఎంఎస్‌ఎమ్‌ఈలో నమోదు చేసుకుని, అవసరమైన ఫుడ్ లైసెన్సులు కూడా పొందారు. పోషకాలతో నిండిన సంప్రదాయ ఆహారం. ఇప్పపువ్వుతో తయారైన లడ్డు తినడం ద్వారా జీర్ణక్రియ మెరుగుపడడం, రోగ నిరోధక శక్తి పెరగడం, శక్తి స్థాయి పెరగడం, కొలెస్ట్రాల్, బరువు నియంత్రణ, డయాబెటిస్ నియంత్రణలో సహకారం వంటివి కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. పూర్వకాలం నుంచే ఆదివాసీ గిరిజనులు ఇప్పపువ్వును పోషకాహారంగా వినియోగించే వారని, ఇప్పటికీ గుత్తికోయ గూడాల్లో పిల్లలకు ఇప్పపువ్వు కుడుములు, లడ్డులు తినిపిస్తారని స్థానికులు చెబుతున్నారు. గర్భిణీ స్త్రీలకు మేలు. ఇప్పపువ్వు లడ్డు గర్భిణీ స్త్రీలకు ఎంతో మేలు చేస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఇందులో ఉండే ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు తల్లి ఆరోగ్యానికి, పుట్టబోయే బిడ్డ శారీరక అభివృద్ధికి ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఇప్పపువ్వు లడ్డు తయారీతో ఆర్థిక భరోసాకు దోహదం చేస్తోందని, గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతోంది

మేడారం జాతరలో విస్తృత వైద్య సేవలు50 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి....ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త. మేడారం జాతరకు వచ్చే లక్షలాది భక్తుల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. జాతర ప్రధాన వేదిక సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపంలో 50 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు 30 ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ప్రారంభించారు. జాతర కాలంలో 24 గంటలపాటు వైద్య సేవలు అందించేందుకు 5192 మంది వైద్య, పారా మెడికల్ సిబ్బందిని విధుల్లోకి దించారు. జాతర అనంతరం కూడా స్థానిక గిరిజనులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా 10 మెడికల్ క్యాంపులు నిర్వహించనున్నారు. మేడారం చుట్టుపక్కల ఉన్న ఏటూరునాగారం, ములుగు, పస్రా, గోవిందరావుపేట, మంగపేట ఆసుపత్రులను పటిష్ఠం చేశారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలకు భక్తులు వచ్చే నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా 325 మంది స్విమ్మర్లు, రక్షణ సిబ్బందిని మోహరించారు. అలాగే అగ్నిప్రమాదాల నివారణకు 268 మంది అగ్నిమాపక సిబ్బంది, 15 ఫైర్ బ్రిగేడ్లు, 12 మిస్ట్ బుల్లెట్లు, రెండు ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేసారు.

# ములుగు వార్త

## మేడారం జాతరలో విస్తృత వైద్య సేవలు

**50 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి....**





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.** మేడారం జాతరకు వచ్చే లక్షలాది భక్తుల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. జాతర ప్రధాన వేదిక సమీపంలోని టీటీడీ కళ్యాణ మండపంలో 50 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో పాటు 30 ప్రాంతాల్లో మెడికల్ క్యాంపులు ప్రారంభించారు. జాతర కాలంలో 24 గంటలపాటు వైద్య సేవలు అందించేందుకు 5192 మంది వైద్య, పారా మెడికల్ సిబ్బందిని విధుల్లోకి దించారు. జాతర అనంతరం కూడా స్థానిక గిరిజనులకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా 10 మెడికల్ క్యాంపులు నిర్వహించ నున్నారు. మేడారం చుట్టుపక్కల ఉన్న ఏటూరునాగారం, ములుగు, పస్రా, గోవిందరావుపేట, మంగపేట ఆసుపత్రులను పటిష్ఠం చేశారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలకు భక్తులు వచ్చే నేపథ్యంలో ప్రమాదాలు జరగకుండా 325 మంది స్విమ్మర్లు, రక్షణ సిబ్బందిని మోహ రించారు. అలాగే అగ్నిప్రమాదాల నివారణకు 268 మంది అగ్నిమాపక సిబ్బంది, 15 ఫైర్ బ్రిగేడ్లు, 12 మిస్ట్ బుల్లెట్లు, రెండు ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేసారు.

## మేడారం జాతరలో ఏఐ సాంకేతిక భద్రతా ఏర్పాట్లు

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం మహా జాతర సందర్భంగా భక్తుల భద్రత, సురక్ష, జనసమూహ నియంత్రణకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. టీజీ–క్వెస్ట్ ప్రాజెక్ట్ పరిధిలో ఏఐ ఆధారిత డ్రోన్ నిఘా, జనగణన, ముఖ గుర్తింపు వ్యవస్థలను మేడారం ఆలయ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో అమలు చేశారు. ఆలయంలోకి వచ్చే, బయటకు వెళ్లే భక్తుల సంఖ్యను రియల్ టైమ్‌లో పర్యవేక్షించేందుకు పీటీజెడ్ కెమెరాల ద్వారా ఏఐ ఆధారిత జనగణన వ్యవస్థను వినియోగిస్తున్నారు. దీని ద్వారా జనసాంద్రతను నిరంతరం గమనిస్తూ అధిక రద్దీని నివారించే చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన సమయంలో పోలీస్, పరిపాలనా యంత్రాంగం తక్షణమే స్పందించేలా ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో ముఖ గుర్తింపు వ్యవస్థను ఏర్పాటు చేసి, గుర్తింపు పొందిన నేరస్తులను గుర్తించడం, అనుమానాస్పద కదలికలను పర్యవేక్షించడం ద్వారా ముందస్తు నేర నిరోధక చర్యలను బలోపేతం చేశారు. తప్పిపోయే ఘటనలను నివారించేందుకు క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రిస్ట్‌బ్యాండ్ విధానాన్ని ఈ నెల 26 నుంచి అమలు చేస్తున్నారు. పిల్లలు, వృద్ధులను వేగంగా గుర్తించే లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా 11 ప్రధాన రవాణా కేంద్రాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన ఆధ్యాత్మిక సమాగమాల్లో ఒకటైన మేడారం జాతరలో భక్తులకు పూర్తి భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



## రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బిఎల్ఓ అవార్డుకు ఎంపికైన అంగన్వాడీ టీచర్ కొర్స సమ్మక్క..

### జాతీయ, రాష్ట్ర ఎన్నికల అధికారులు గ్యానేష్ కుమార్, సుదర్శన్ రెడ్డి చేతుల మీదగా అవార్డు అందుకున్న బి ఎల్ ఓ సమ్మక్క..



**వెంకటాపురం ప్రభాతవార్త** బి ఎల్ ఓ గా ఉత్తమ సేవలు అందించినందుకు గాను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజక వర్గం నుండి అంగన్వాడీ ఉపాధ్యాయురాలు కొర్స సమ్మక్క ను రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బి ఎల్ ఓ అవార్డు కు ఎంపికైంది. భద్రాచలం నియోజక వర్గం వెంకటాపురం మండలం, బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చిరుతపల్లి పోలింగ్ స్టేషన్ నెంబర్ 28 బి ఎల్ ఓ గా సమ్మక్క పని చేస్తున్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు నమోదు చేయడం, ఓటు హక్కు ని వినియోగించుకునేల అవగాహనా కల్పించడం, ఓటు ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించడం లో ముందంజలో ఉంటుంది. స్పెషల్ ఇంటెన్సివ్ రెవిజన్ తూ చ తప్పకుండ చేసేది. సమ్మక్క సేవలను గుర్తించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదివారం జాతీయ ఎన్నికల ఓటర్ల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అధ్యక్షతన జాతీయ ఎలక్షన్ కమిషనర్ గ్యానెష్ కుమార్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా కొర్స సమ్మక్క కు రాష్ట్ర స్థాయి ఉత్తమ బి ఎల్ ఓ అవార్డు అందజేశారు.. కష్టపడి పని చేసినందుకు ఉత్తమ బి ఎల్ ఓ గా గుర్తించి అవార్డు ఇచ్చినందుకు జాతీయ, రాష్ట్ర ఎన్నికల కమిషన్స్ కు సమ్మక్క ధన్యవాదములు తెలిపింది.




## ఏటూర్‌నాగారం వార్త

## మోడల్ స్కూల్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్‌కు దరఖాస్తులు ఆహ్వానం

**గోవిందరావుపేట ప్రభాతవార్త**

2026 27 విద్యా సంవత్సరానికి, తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయి లో ఆరు నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అడ్మిషన్ పొందడానికి ఎంట్రెన్స్ ఎగ్జామ్ కోసం అప్లై చేసుకోవడానికి, జనవరి 28వ తారీకు నుంచి ఫిబ్రవరి 28వ తారీకు వరకు విద్యార్థులు అప్లై చేసుకోవచ్చు అని అలాగే ఆరో తరగతిలో కొత్త గా అడ్మిషన్ కోసము మరియు 7, 8,9,10, తరగతిలో మిగిలి ఉన్న సీట్లలో అడ్మిషన్ కోసము ఆన్లైన్ లో అప్లై చేసుకుని ఎగ్జామినేషన్ ద్వారా, మోడల్ స్కూల్లో అడ్మిషన్ పొందవచ్చు అని, స్కూల్ తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయి ప్రిన్సిపల్ గండు కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు అన్ని సౌకర్యాలు ఉండి కంప్యూటర్ ల్యాబ్ మరియు ఇంగ్లీష్ ల్యాబ్ మ్యాథమెటిక్స్ ల్యాబ్ అంతే కాకుండా రోబోటిక్స్ ల్యాబ్ కూడా విద్యార్థులకు అందుబాటులో ఉన్న మోడల్ స్కూల్లో ఇంగ్లీష్ మీడియం లో విద్యను అభ్యసించుటకు తల్లిదండ్రులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఎంట్రన్ టెస్ట్ కు అప్లై చేసుకోవాలని పిలుపునిచ్చారు

## రాఘవులు గౌడ్ ఆశయ సాధన కోసం పనిచేస్తాం..

### కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్‌కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ



**గోవిందరావుపేట ప్రభాతవార్త** (దుంపిల్లగూడెం ) గ్రామంలోని ఆదివారం నాడు, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు దోనికెలా రాఘవులు గౌడ్ సంతాపసభ దుంపిల్లా గూడెం ఉపసర్పంచ్ బండి రాజశేఖర్ గౌడ్, అధ్యక్షతన జరిగిన సంతాప సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుండెబోయిన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ, రాఘవులు గౌడ్, కల్లుగీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేసేవాడని అన్నారు. ఆయన లేని లోటు సంఘానికి తీరని లోటని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం సంఘం ఆధ్వర్యంలోకల్లు గీత కార్మికుల హక్కుల కోసం పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుమారులు దొనికల యుగెందర్ గౌడ్, గోపి గౌడ్ లకు ధైర్యం చెప్పి కల్లుగీత కార్మిక సంఘం ఎల్ల వేలలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కందుల బాబు గౌడ్, మండల అధ్యక్షులు రుద్రబోయిన మల్లేష్ గౌడ్, కార్యదర్శి వత్సవాయి సారయ్య గౌడ్, కొండ వీరేశం గౌడ్, బొమ్మగాని జాని గౌడ్, మరికంటి సారి బాబు గౌడ్, బొమ్మ గాని శ్రీనివాస్ గౌడ్, బొమ్మగాని శోభన్ గౌడ్, దొనికల మల్లికార్జున్ గౌడ్, పూజరి సారంగం గౌడ్, మునిగాల ఉదయ్ కుమార్ గౌడ్ ,ఉప్పలయ్య గౌడ్, చింత వీరమల్లు గౌడ్, ఎలూగూరి సత్యనారాయణ గౌడ్, తోపాటు పాల్గొన్నారు.

## భక్తులకు అసౌకర్యం కలిగించవద్దు

### రామప్ప దుకాణదారులకు ఎస్సై కౌన్సిలింగ్

### 320 పోలీసు సిబ్బందితో రామప్పలో భారీ భద్రత

### వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు



**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త** రామప్పలో చిరు దుకాణదారులు దేవాలయానికి దర్శించుకునే భక్తులకు ఎటువంటి అసౌకర్యానికి గురి చేయవద్దని ఎస్సై చల్ల రాజు కోరారు. ఆదివారం దుకాణదారులతో మాట్లాడుతూ రోడ్డుమీద ఇరువైపులా ఆటో రిక్షాలు, తోపుడుబండ్ల ద్వారా దుకాణాలను ఏర్పాటు చేసుకుని భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వాటిని తొలగించారు. మళ్లీ పునరావృతం అయితే కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. మేడారం జాతర సందర్భంగా రామప్పలో లక్షల మంది భక్తులు వస్తారని, అంతేకాకుండా మండలంలోని గుర్రంపేట గ్రామంలో కూడా సమ్మక్క సారలమ్మ జాతర అత్యధిక భక్తులతో జరుగుతుందని ,అందుకోసం 320 పోలీసు సిబ్బందితో పాటు ఒక డిఎస్పి, నలుగురు సిఐలు, 12 మంది ఎస్ఐ,లతో భారీ భద్రత ఉంటుందని ఎస్ఐ పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం నుండి పోలీస్ సిబ్బంది విధులలో పాల్గొంటారని అన్నారు. భక్తుల భద్రత దృశ్య రామప్ప చెరువు కట్ట మీదికి అనుమతి లేదని ఎస్ఐ చల్లరాజు తెలిపారు.

## జిల్లా స్థాయి స్పోర్ట్స్ కరాటే సమావేశం



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జనవరి 25:** ములుగు జిల్లా స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కరాటే అకాడమీలో జిల్లా స్థాయి సమావేశం ఆదివారం నిర్వ హించారు ఈ సందర్భంగా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎం.డి. అబ్బు మాట్లాడుతూ తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ మరియు రాష్ట్ర జనరల్ సెక్రటరీ శ్రీ రామస్వామి ఆదేశాల మేరకు, ఈ సమావేశం నిర్వహించబడిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రీ.వీ మెంబర్షిప్ జారీ, అలాగే 2026 ఫిబ్రవరి 3వ మరియు 4వ తేదీలలో నిర్వహించనున్న రీ.వీ రాష్ట్ర స్థాయి సెలెక్షన్స్‌లో జిల్లా నుంచి పాల్గొనబోయే క్రీడాకారుల ఎంపిక మరియు వారికి ఇవ్వాల్సిన శిక్షణ, తయారీ చర్యలపై విస్తృతంగా చర్చించామని తెలిపారు. అలాగే సీఎం కప్ పోటీల్లో జిల్లా జట్టు పాల్గొనడం, జిల్లా స్థాయి కరాటే కార్యకలాపాలు, రాబోయే ఈవెంట్ల ప్రణాళిక, ప్లేయర్ రిజిస్ట్రేషన్, మరియు కరాటే మాస్టర్ల మెంబర్షిప్ స్వీకరణ వంటి కీలక అంశాలపై పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు, కోచ్‌లు, క్లబ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేసినందుకు వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## చాకచక్యంగా ట్రాఫిక్ నియంత్రణ

### మేడారం నుండి వస్తున్న భక్తులను దారి మళ్లింపు.

### ట్రాఫిక్ నియంత్రణలో పాత్రికేయులు.



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఆదివారం సాయంత్రం మేడారం నుండి ఇతర ప్రదేశాలకు వెళ్లే భక్తులు అధిక సంఖ్యలో వారి గమ్యస్థానాలకు తిరుగు ప్రయాణం చేయడం వలన ట్రాఫిక్ జాం ఎక్కువ అయింది. పసర నుండి మేడారం రోడ్డుకు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం కావడం వలన పోలీసులు చొరవ తీసుకొని ట్రాఫిక్ ను మళ్లింపు చేసినారు. మేడారం నుండి వచ్చే భక్తులను పసర జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల పక్క సందు నుండి రెడ్డి బజార్ మీదుగా జాతీయ రహదారి 163కి మళ్లింపు చేసినారు. ట్రాఫిక్ నియంత్రణలో గంటల తరబడి ఎస్సై నాగరాజు, వార్త ప్రతినిధి కళ్లెం రవీందర్ రెడ్డి, ఆంధ్రప్రభ, నవతెలంగాణ సీనియర్ పాత్రికేయులు సామ బుచ్చిరెడ్డి, తుక్కాని ఎల్లారెడ్డి, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొని ట్రాఫిక్ నియంత్రణని చాకచక్యంగా దారి మళ్లింపు చేసి మేడారం నుండి వచ్చిన భక్తులను వారి గమ్యస్థానాలకు తొందరగా చేరే విధంగా ప్రయత్నం చేసినారు.

## మల్లయ్య మృతదేహానికి నివాళులర్పించిన. కుడుముల లక్ష్మీ నారాయణ

**మంగపేట జనవరి25, ప్రభాతవార్త.**



మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకులు ముప్పారాపు సందీప్ తాతయ్య గారైన కొత్తకొండ మల్లయ్య మృతి చెందగా వారి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ వీరి వెంట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోరం సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం మండల ఆర్గనైజేషన్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, కమలాపురం, గ్రామ బీ సీ సెల్ ప్రధాన కార్యదర్శి పంజాల సత్యం, మంగపేట మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, తదితరులు పాలుగోన్నారు

## విఆర్ కె పురం పంచాయితిలో ప్రజల సమస్యల పై ముందడుగు

**వెంకటాపురం ప్రభాతవార్త** వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు లేవని గ్రామపంచాయతీ ప్రజలు సర్పంచ్ రమ్య దృష్టికి తీసుకవెళ్లారు. వెంటనే స్పందించిన సర్పంచ్ వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలో ఏ ఒక్క విద్యుత్ స్తంభానికి కూడా విద్యుత్ దీపాలు లేకుండా ఉండకూడదని పంచాయితీ సిబ్బందికి తెలియచేసారు. ప్రతి ఒక స్తంభానికి విద్యుత్ లైట్ వెలిగేటట్లు చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వి ఆర్ కె పురం పంచాయితీ సెక్రటరీ రాజేందర్, వార్డు మెంబర్ మంగవేణి, పంచాయతీ సిబ్బంది బ్రహ్మం, వెంకటేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగాకందిబండ అంగన్‌వాడీ సెంటర్‌లో క్రీడా పోటీలు

**ఆత్మకూర్, ప్రభాత వార్త జనవరి 24**

దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆత్మకూరు మండలం కందిబండ గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో తల్లుల కమిటీ సభ్యులు, చిన్నారుల కోసం క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల శారీరక, మానసిక వికాసాన్ని దృష్టిలో పెట్టుకుని రన్నింగ్, బస్తా పరుగు, స్కిప్పింగ్, కుర్చీ పరుగు, రంగవల్లి వంటి వివిధ క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. చిన్నారులు ఆనందోత్సాహాలతో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. తల్లుల కమిటీ సభ్యులు కూడా క్రీడా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా స్థానిక అంగన్‌వాడీ టీచర్ సుమలత మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ పండుగలను పిల్లలతో కలిసి జరుపుకోవడం ద్వారా దేశభక్తి



భావనలు పెంపొందుతాయని తెలిపారు. అలాగే క్రీడలు పిల్లల సమగ్ర అభివృద్ధికి ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని చిన్నారులను అభినందించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్‌లో నిర్వహించిన ఈ క్రీడా కార్యక్రమం ఉల్లాసభరిత వాతావరణంలో విజయవంతంగా సాగింది.




## ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం ద్వారా స్వయం ఉపాధికి బాటలు

### 200 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని





**జనవరి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం కార్యక్రమంలో భాగంగా 200 మంది మైనారిటీ మహిళా లబ్ధిదారులకు కుట్టు మిషన్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మైనారిటీల సంక్షేమాన్ని మాటల్లో కాదు, పనుల్లో చూపిస్తోందని అన్నారు. గత పాలనలో మైనారిటీలను ఓటు బ్యాంకులా మాత్రమే చూశారని, కానీ ప్రస్తుతం ప్రభుత్వం మైనారిటీలను భాగస్వాములుగా భావిస్తూ వారి ఆర్థిక బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం ద్వారా యువతకు, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. కుట్టు మిషన్లు, వ్యాపార రుణాలు, నైపుణ్య శిక్షణల ద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇది కేవలం సంక్షేమ పథకం మాత్రమే కాదని, అభివృద్ధికి పునాది వేస్తున్న కార్యక్రమమని అన్నారు. మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సకాలంలో అందిస్తున్నామని, మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా హాస్టళ్లు, కోచింగ్ సెంటర్లు, వృత్తి శిక్షణ కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. మైనారిటీ కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను సమానంగా చూసే విధానంతో పాలన సాగిస్తోందని, మతం పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలకు భిన్నంగా ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. లబ్ధిదారులు ఈ కుట్టు మిషన్లను సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇది మొదలు మాత్రమేనని, రాబోయే రోజుల్లో మైనారిటీల కోసం మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొస్తామని తెలిపారు. ఇప్పటికే మరో 200 కుట్టు మిషన్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి వెల్లడించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు మైనారిటీ అనుబంధ సంఘ నాయకులు, మైనారిటీ పెద్దలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి జాతీయ పురస్కారాలు ఎమ్మెల్యే నాయిని

**జనవరి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**





:పలు రంగాల్లో విశేష కృషి చేసిన వారిని గుర్తించి పురస్కారాలు అందజేయడం అభినందనీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం తెలుగు వెలుగు సాహితీ వేదిక స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతులను పురస్కరించుకొని జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హాజరయ్యారు. నిర్వాహకులతో కలిసి అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ లాంటి మహనీయుల ఆశయాలు సమాజానికి ఎప్పటికీ మార్గదర్శకమని అన్నారు. వారి పేర్లతో జాతీయ పురస్కారాలు ప్రదానం చేయడం ద్వారా సేవాభావాన్ని ప్రోత్సహించిన నిర్వాహకులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో సంస్థకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో సేవలందించిన పలువురికి జాతీయ పురస్కారాలను అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, డాక్టర్ వంగాల శాంతికృష్ణ ఆచార్య, పోలోజు రాజ్ కుమార్ ఆచార్య, డాక్టర్ వంగల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమం కోసం పాటుపడే పార్టీ కాంగ్రెస్

**జనవరి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:గిరిజనుల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య అన్నారు. ఆదివారం హనుమకొండ బస్టాండ్ సమీపంలోని శ్రీహర్ష కన్వెన్షన్ హాల్ నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా బంజారా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె బంజారా గోత్ర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. విద్య, ఉపాధి, ఆరోగ్యం రంగాల్లో బంజారా సమాజం మరింత ముందుకు రావాలని ఆకాంక్షి ంచారు. తరతరాలుగా బంజారా సమాజం తన ప్రత్యేకమైన భాష, వేషధారణ, నృత్యాలు, పండుగలు, ఆచార సంప్రదాయాలను కాపాడుకుంటూ ముందుకు సాగడం అభినందనీయమని తెలిపారు. బంజారా గోత్ర క్యాలెండర్ ఆవిష్కరణ ద్వారా యువతకు బంజారా సంస్కృతి,





చరిత్రపై అవగాహన మరింత పెరుగుతుందని, ఇది గిరిజన వారసత్వాన్ని రాబోయే తరాలకు అందించే మంచి ప్రయత్నమని ఎంపీ అన్నారు. సామాజిక ఐక్యత, పరస్పర గౌరవం, సాంస్కృతిక విలువలే దేశ బలమని పేర్కొంటూ, ఇలాంటి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు సమాజాన్ని ఏకం చేసే వేదికలుగా నిలుస్తాయని చెప్పారు. బంజారా సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ డా. కడియం కావ్య భరోసా ఇచ్చారు. హనుమకొండ లోని గిరిజన భవన అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పోరిక వీరన్న నాయక్, సంగెం మాజీ జెడ్పీటిసి వీరమ్మ, రిటైర్డ్ డిఈఓ జవహర్ లాల్ నాయక్, డి ఎం హెచ్ ఓ రవిరాథోడ్, రిటైర్డ్ ఆర్ జె డి వెంకట్రాం, మరియు భోజ్ నాయక్, డాక్టర్ రమేష్ నాయక్, వెంకట్ నాయక్, సర్పంచ్ బానోతు అరుణ రాజేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వార్తాపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఆర్టీసీ డిస్పెన్సరీ డాక్టర్లు మన్మోహన్ సింగ్, శృతి



**జనవరి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

వార్త దినపత్రిక క్యాలెండర్ను శనివారం ఆర్టీసీ డిస్పెన్సరీ డాక్టర్లు మన్మోహన్ సింగ్, స్మృతిలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి భయాలు లేకుండా నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పొందుతున్న వార్తాపత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయాలు, క్రీడలు, వినోదం, స్థానిక మరియు అంతర్జాతీయ సంఘటనలతో పాటు ఆర్టీసీ కి సంబంధించిన అనేక వార్తలు వెలుగులోకి తెస్తున్న వార్త సిబ్బందికి, వార్త యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతూ వార్తాపత్రిక రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్పెన్సరీ సిబ్బంది సంగీత, రమేష్, మనోజ్, ఝాన్సీ, సరిత తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఏటా దేవతలను దర్శించుకోవడం ఆనవాయితీ

### కుటుంబ సమేతంగా గిరిజన తల్లుల కు మొక్కులు

### నూతన కట్టడాలతో భక్తులకు ఇబ్బందులు

### బిఎన్అర్ కేఎస్ రాష్ట్ర నాయకులు వేములకొండ సంపత్

*వరంగల్ సిటి జనవరి25 ప్రభాతవార్త*

ప్రతి ఏటా గిరిజన దేవతలైనటు వంటి మేడారం సమ్మక్క సారలమ్మ లను దర్శించుకోవడం మా పూర్వీకుల నుండి ఆనవాయితీ గా వస్తుందని బిఎన్అర్ కేఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ జిల్లా ఇంఛార్జి



వేములకొండ సంపత్ తెలిపారు. వేములకొండ సంపత్ కుటుంబ సమేతంగా ఆదివారం మేడారం చేరుకొని గిరిజన తల్లుల కు మొక్కులు చెల్లించారు. అనంతరం సంపత్ మాట్లాడుతూ మా పూర్వీకుల నుండి మేడారం చేరుకోవడం జరుగుతుంది. సమ్మక్క సారలమ్మ లు కోర్కెలు తీర్చే తల్లులు అని అన్నారు.ఏ కోర్కెలు కోరుకున్న తల్లుల కు మొక్కులు చెల్లించిన వెంటనే తప్ప కుండా తీర్చుతుందని అన్నారు.కుటుంబ సమేతంగా ప్రతి సంవత్సరం వెల్లడం వారి దీవెనల తోనే సాధ్యం అవుతుంది అన్నారు.అలాగే మేడారం లో నూతన కట్టడాలు అధ్బుతం గా ఉన్న భక్తుల కు దర్శనం చేసుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు.క్యూలైన్ లు పాత వాటి కంటే ఇరుకుగా మారాయని స్త్రీ లకు,పెద్ద వారికి ఆ సౌకర్యంగా ఉన్నాయని తెలిపారు. మేడారం వెళ్ళిన భక్తులకు తల్లులకు బియ్యం పోసి పాదాలను తాకే అదృష్టం లేకుండా పోయిందని నిరాశ చెందారు.వన దేవతలను వనం లో ఉన్నట్టుగా ఉంటేనే బాగుండు అని తన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని ప్రతిజ్ఞ

### వర్ధన్నపేటలో ఘనంగా 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం

*వర్ధన్నపేట/వరంగల్ జనవరి 25 ప్రభాతవార్త*

ప్రజాస్వామ్యంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని వర్ధన్నపేట మండల తాసిల్దార్ విజయసాగర్ పిలుపునిచ్చారు. ఆదివారం 25 జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా పట్టణ కేంద్రంలోని మైనార్టీ పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పట్టణంలోని ప్రధాన రహదారి పై విద్యార్థులు ఓటు వేయండి ప్రజాస్వామ్యాన్ని రక్షి ంచండి, మై ఓట్ మై ఇండియా అంటూ నినాదాలు చేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. కుల మత, వర్గ, భాషా భేదాలకు తావులేకుండా, ఎటువంటి ఆశలకు, ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఎన్నికలో భయం లేకుండా ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ సుధీర్ కుమార్, ఎస్.ఐ సాయిబాబు మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, యువత దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికల ప్రక్రియలో చురుగ్గా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, బి.ఎల్.ఓ లు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# మేడారం జాతర కు ప్రత్యేక బస్సులు ప్రారంభం

*వరంగల్ సిటి జనవరి25 ప్రభాతవార్త*

మేడారం మహా జాతర బస్సులను వరంగల్ బస్ స్టేషన్ లో ఇంతేజార్ గంజ్ సీఐ ఎం ఎ షుకుర్ ఆదివారం ప్రారంభించారు. హనుమకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మేడారం మహా జాతర సందర్భంగా భక్తులు ఎంత భక్తి





శ్రద్ధతో అమ్మవారి దర్శనం చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ వారు ఎంతో క్రమశిక్షణతో ప్రయాణికులను చేరవేయడం అభినందనీయమన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ భక్తులను చేరవేసి జాతర విజయవంతంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని కోరారు.వరంగల్ బస్టాండ్ నుంచి సుమారు లక్ష మంది ప్రయాణికులు చేరవేసేలా 290 బస్సులను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.ప్రయాణికులకు ప్రత్యేకంగా నాలుగు క్యూలైన్ల ద్వారా టికెట్ ఇచ్చి,ఈనెల 25 నుండి ఫిబ్రవరి1 వరకు ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రైల్వే ఆర్పిఎఫ్ ఏఎస్ఐ ఎంవి రావు,హెచ్ సి శేషాద్రి,హనుమకొండ డిపో అసిస్టెంట్ మేనేజర్స్ నజియా సుల్తానా,వి చంద్రశేఖర్,ఈ డబ్ల్యూ బి మెంబర్ జి సుందరయ్య, వరంగల్ స్టేషన్ మేనేజర్స్ గౌస్ మోహినిద్దీన్,ఆర్ వెంకటేశ్వర్లు,క్యాంప్ ఇన్చార్జీలు ఎన్ వి రెడ్డి, పాషా,ఉద్యోగులు జి ఏ ఎస్ రెడ్డి,కోట రాజు,జి ఆర్ చందర్,కె బి రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా వరంగల్ జిల్లా కలెక్టర్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు

*వరంగల్ కలెక్టరేట్ ప్రకభాతవార్త+*

25 జనవరి జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో




వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఎన్నికల నిర్వహణలో ఉత్తమ కృషికి ఘన గుర్తింపు గౌరవ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు.జిల్లావ్యాప్తంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్లను ఆకర్షించే విధంగా గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వినూత్న ఓటర్ అవగాహన కార్యక్రమాల అమలు ద్వారా ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచినందుకు గాను ఈ రాష్ట్ర స్థాయి అవార్డు వరంగల్ జిల్లాకు లభించింది.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని ప్రశంసలు వెల్లువెత్తాయి. కలెక్టర్ డా. సత్య శారదకు అధికారులు, సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలిపారు.




# 16 వ జాతీయ ఓటర్ దినోత్సవం జయప్రదం

## గీసుగొండ మండల సమాఖ్య.

*గీసుగొండప్రభాతవార్త.*

ఈరోజు జాతీయ ఓటర్ దినోత్సవాన్నిపురస్కరించుకొని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రగతి మండల సమైక్య గీసుగొండ కార్యాలయంలో సమైక్య అధ్యక్షురాలు ఖిగట్టు రాధికఖి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల ప్రాజెక్టు మేనేజర్ ఖిముక్కెర ఈశ్వర్ ఖిమాట్లాడుతూ ఓటును



హక్కుతో సమానంగా, విధిగా బాధ్యత తో భావించినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుల ఓటు క్రియాశీలకమవుతుందని, పారదర్శకమైన, ప్రజాస్వామ్య వ్యవస్థకు మన ఓటు జవాబుదారీ కావాలని ఆ దిశలో ప్రతి ఓటరు అవగాహన పొందాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ఖిఏపిఎం ఖిఈశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ బొజ్జ.సురేశ్ మహిళా సంఘ సభ్యులచే ఓటర్ ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా సంఘ సభ్యులు "ఇందిరా మహిళా శక్తి ఓటర్ శక్తి " అనే నినాదంతో మానవ హారాన్ని , ర్యాలీని నిర్వహించడం జరిగింది. సమైక్య ఓబి సభ్యులు శారద, శిల్ప, పద్మావతి ,రజిత, జయంతిక, సిఆర్పి లు కవిత, శ్రీలత,మొదలగు వారు పాల్గొన్నారు.

# నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ఎవివి విద్యార్థుల ర్యాలీ

*వరంగల్ సిటి జనవరి25 ప్రభాతవార్త*

వరంగల్ నగరంలోని ఎవివి డిగ్రీ కళాశాల,ఎన్ ఎస్ఎస్ విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు ప్రజాస్వామ్య బలోపేతంలో ఎన్నికల యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ప్రతి ఒక్కరు ఓట్లు,ఎన్నికల అంశాలపై అవగాహన పెంచుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఓటు వినియోగించుకోవడం వలన దేశ భవిష్యత్తు నిర్ణయించబడుతుంది అనే విషయాలను ప్రతి ఒక్కరు గ్రహించాలని అన్నారు.ఓటు ద్వారా అసమర్థుల చేతులకు దేశ పాలన వ్యవస్థ వెల్లకుండా ఆపవచ్చు అని వివరించారు.ఈ కార్యక్రమంలో కేయు రిజిస్ట్రార్ రామచంద్రం, ఏవివి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జక్కోజు శ్రీనివాస్, శ్రీనివాసరావు పాల్గొన్నారు, కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ చందా విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆఫర్ పేర కుచ్చుటోపీ..!!

- సగం ధరకే గృహోపకరణాలు అంటూ ఘరానామోసం..!
- సిద్దిపేటలో షాపు ఉందంటూ నమ్మించిన ముఠా
- ముందు డబ్బు.. సాయంత్రం సామాను అని తీరా ఫోన్ స్విచ్‌ఆఫ్
- పలువురి వద్ద డబ్బులు వసూలుచేసిన ముఠా
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

**బచ్చన్నపేట, జనవరి 25 ప్రభాతవార్త :**

ఎక్కువగా సైబర్‌మోసాలు, ఆన్‌లైన్ మోసాలతో అధికారులు ప్రజలను ఎంతఅప్రమత్తత చేస్తున్నాకూడా... ప్రజలు మాత్రం మాయగాళ్ల ముఠా సభ్యులచేతుల్లో ఏదో ఒకవిధంగా మోసపోతూనే ఉన్నారు.... ఆఫర్ ఆఫర్ సగం ధరకే గృహోపకరణాలు అని... దానికంటూ సరికొత్త షాపునుకూడా ఓపెన్ అయ్యిందని.. ఇప్పుడు డబ్బులు కట్టండి.. సాయంత్రం వస్తువులు తెచ్చి ఇస్తాం అని నమ్మించిన ముఠాసభ్యులు డబ్బులు వసూలుచేసుకొని ఉడాయించడం.. తీరా తాము మోసపోయాని బాధితులు పోలీసులను ఆశ్రయించిన సంఘటన బచ్చన్నపేట మండలం ఆలింపూర్‌లో నెలకొంది. సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి... బచ్చన్నపేట మండలంలోని ఆలింపుర్ గ్రామంలో శనివారం ఉదయం బచ్చన్నపేట నుండి వెళ్లే రాజీవ్ రహదారిపై కారులో నలుగురు వ్యక్తులు దిగి ఆలింపూర్ గ్రామంలో రహదారికి అనుకొని ఉన్న కాలనీలో కాలనివాసులతో సిద్దిపేట జిల్లా బస్టాండ్‌వద్ద శ్రీరాం ఫైనాన్స్ సమీపంలో కొత్తగా ఎలక్ట్రానిక్ షాపు ఓపెన్ అయ్యిందని, అందులో మేము పనిచేసేవారమని, మా షాపులో సగంరేటు గృహోపకరణాలు అంటు గ్రామస్తులను నమ్మబలికించి రూ.20వేల ఫ్రిడ్జ్ ముందుగా బుక్ చేసుకుంటే రూ.10వేలకు వస్తుందని, అలాగే ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు సగం ధరకే వస్తాయని కాలని వాసులను మాయమాటలతో నమ్మించారు. దీంతో ఆలింపూర్ గ్రామానికి చెందిన పారిపల్లి బాలయ్యను రిఫ్రీజేటర్, వాషింగ్ మిషన్ ముందు బుక్‌చేసుకుంటే నాదిబాధ్యత అంటూ ముఠాసభ్యులోని వ్యక్తి రవి రాథోడ్ అనే మోసగాడు నమ్మించి డబ్బులు రూ.5వేల నగదుతోపాటు రూ.4.900 నగదును



రవి రాథోడ్ ఫోన్‌పేకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన పారిపల్లి సంధ్య వద్ద మూడు బర్నర్ల గ్యాస్ పోయికి రూ.15వేలు ఉంటే రూ.5వేలకు వస్తుంది బుకింగ్ కింద వారి వద్ద నుండి రూ.5వేలు డబ్బులు నగదు తీసుకున్నారని, అలాగే గుండాని సూజత వద్ద బుకింగ్ కోసం రూ.5వేల నగదు తీసుకున్నారు. కాగా, ముఠా సభ్యులు వారిపోనులో బాధితుల ఫోటోలు, ఆధార్ కార్డు తీసుకొని సాయంత్రం గృహోపకరణాలు తెచ్చిస్తామని నమ్మించి ఉడాయించారు. తీరా.. సాయంత్రం వరకు కూడా వారు రాకపోయేసరికి బాధితులు వారు ఇచ్చిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయడంతో బాధితుల ఫోన్ నెంబరు బ్లాక్‌లోపెట్టి తీరాసమాయానికి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు. దీంతో ఆలింపూర్ గ్రామస్థులు వంగల శ్రీకాంత్‌రెడ్డి, దేవి ఎల్లరెడ్డిలు కలిసి ఆదివారం ఉదయం సిద్దిపేట జిల్లా బస్టాండ్ వద్దగల శ్రీరాంఫైనాన్స్‌వద్దకు వెళ్ళి గృహోపకరణాల షాపు విషయమై విచారిస్తేచేస్తే అక్కడ ఎలాంటిది కొత్తగా ఎలక్ట్రానిక్ షాప్ ఓపెన్ కాలేదని తెలవడంతో భాదితులు మోసపోయినట్లు తెలుసుకోని బచ్చన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





## జిల్లాకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్నికల పురస్కారం



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఎన్నికల శిక్షణ సామర్థ్య పెంపువిభాగంలో భాగంగా జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్నికల పురస్కారంకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఉత్తమ జిల్లా పురస్కారాన్ని హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఆదివారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అందుకున్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025సంవత్స రానికి గాను ఎన్నికల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారుల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి శనివారం ప్రకటించారు. ఇందులో జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా శిక్షణ సామర్థ్యపెంపు విభాగంలో ఈ అవార్డును దక్కించుకున్నారు. జనగామ జిల్లాకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడంపట్ల జిల్లా అధికారులు, ప్రజలు సంతోషం వ్యక్తంచేశారు.

# మనోజ్ఞకు మిస్ జనగామ ఇయర్ ఆఫ్‌ది గర్ల్ అవార్డు

**బచ్చన్నపేట, జనవరి 25 ప్రభాతవార్త :**

వాణి హైస్కూల్ విద్యార్థిని పోతుల మనోజ్ఞకు మిస్ జనగామ ఇయర్ ఆఫ్ ది గర్ల్–2026 అవార్డును జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా చేతుల మీదగా అందుకున్నారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రోజున మిషన్ శక్తి జిల్లా మహిళా సాధికారిత కేంద్రం జనగామ వారు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమాలలో వాణి హై స్కూల్ చెందిన మూడవ తరగతి విద్యార్థిని పోతుల మనోజ్ఞ పాల్గొని క్లాసికల్ డాన్స్, జనరల్ నాలెడ్జ్ విభాగంలో లో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించడం



జరిగింది. ఇందుకు గాను పోతుల మనోజ్ఞకు మిస్ జనగాం ఇయర్ ఆఫ్ ది అవార్డు కు ఎంపిక చేయటం జరిగింది. ఈ అవార్డు జనగాం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, అడిషనల్ కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. పోటీలకు న్యాయ నిర్ణేతలుగా జిల్లా పరిషత్ సిఈఓ సరిత, డిఆర్‌డిఓ వసంత, జిల్లా వ్యవసాయ అధికారి అంబిక సోని, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్ టైల్స్ అధికారి చౌదరీశ్వరి తదితరులు వ్యవహరించారు. పాఠశాల కరెస్పాండెంట్ పల్లెరాజు, ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత మాట్లాడుతూ తమ స్కూల్ విద్యార్థి పోతులమనోజ్ఞ జిల్లా స్థాయిలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి అవార్డు అందుకున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేయటమే కాకుండా అభినందించారు. అలాగే స్కూల్ ఉపాధ్యాయులు శ్వేత, శ్రీలత, హైమావతి, మోనిక, శ్రీనివాస్,బాబు, వాణి, స్వప్న, పద్మ,స్వాతి, వినయ్, షారూక్ అభినందించారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పూర్తి

**జనగామ టౌన్, జనవరి 25 ప్రభాతవార్త :**

ఈనెల 26న గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనగామ పట్టణంలోని ధర్మకంచ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఉదయం 9గంటలకు జెండా ఆవిష్కరణ, 9.05గంటలకు జాతీయ గీతం ఆలాపన, 9.10గంటల పరేడ్, 9.25కి జిల్లా అభివృద్ధి సందేశం, 9.50కి సాంస్కృతిక ప్రదర్శనలు, 10.15గంటలకు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంస పత్రాల అందజేత కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ వేడుకలకు అందరూ విచ్చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా కోరారు.

## విద్యార్థులకు క్విజ్ పోటీలు

**జనగామ టౌన్, జనవరి 25 ప్రభాతవార్త :**



జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవాలలో భాగంగా ఆదివారం జనగామ రవాణా శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యార్థులకు రోడ్డుభద్రత వాహన కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించి అందులో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందచేసినట్లు జిల్లా రవాణాశాఖ ఏఎంవీఐ శ్వేత తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రవాణాశాఖ ఏఎంవీఐ శ్వేత, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# నేడు జనగామకు ప్రముఖ గాయకుడు రాం మిర్యాల



**పభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ప్రత్యేకశ్రద్ధతో అభివృద్ధి జరిగిన బతుకమ్మ కుంటలో ప్రముఖ గాయకుడు రాం మిర్యాలచే ఈనెల 26న (సోమవారం) సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. నిర్వేశికార్, ఏరో విల్లాస్ సంస్థ ప్రతినిధులు కలెక్టర్‌ను గతంలో కలిసిన సందర్భంలో జనగామ పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చేనందుకు బతుకమ్మ కుంటను అభివృద్ధి చేయడం జరుగుతుందని, అక్కడ ప్రజలు, చిన్నారులు ఉత్సాహంగా గడిపేలా ఏమైనా కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ కోరగా ఇందుకు సానుకూలంగా స్పందించిన సంస్థ యజమానులు బతుకమ్మ కుంట ప్రారంభమైన నేపథ్యంలో ఈనెల 26న ప్రముఖ గాయకుడు రాం మిరియాలచే కార్యక్రమం ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. దీనికి అవసరమయ్యే అనుమతులతోపాటు ముఖ్య అతిథిగా కలెక్టర్‌ను సంస్థ ప్రతినిధులు కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించడంతోపాటు వారిని అభినందించి తప్పకుండా కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలియచేశారన్నారు. కాగా, బతుకమ్మ కుంటలో ప్రజలకు ఆహ్లాద వాతావరణం కల్పించేందుకు పలు సంస్థలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా కోరారు. 26న (సోమవారం) సాయంత్రం 6గంటలకు బతుకమ్మ కుంటలో ప్రముఖ గాయకుడు రాం మిరియాలచే జరిగే ప్రోగ్రాంకు పట్టణ ప్రజలు ఉచితంగా రావచ్చని, ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని, ప్రజలు సాయంత్రం 5.30గంటల వరకు చేరుకోవాలని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## బద్దిపోచమ్మకు బోనాల మొక్కులు

**బచ్చన్నపేట, జనవరి 25 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని చిన్నరామన్ చర్ల గ్రామంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బద్ది పోచమ్మ తల్లి దర్శనంకోసం మహిళలు భక్తిశ్రద్ధలతో నెత్తిన బోనాలతో బారులు తీరారు. చిన్నరామన్‌చర్ల గ్రామంలో కుమ్మరి శాలివాహనులు డప్పువప్పుల్లు, శివసత్తుల పూనకాల మధ్య ఇంటింటా భక్తిశ్రద్ధలతో బోనాలను నెత్తిన పెట్టుకొని పిల్లాపాపలు, బంధుమిత్రులతో బయలుదేరి బద్ది పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అమ్మవారికి గాజులు, సీరే, సారెలు సమర్పించి ఒడిబియ్యం పోసి పాడిపంట చల్లగా ఉండాలని గుడి చుట్టూరా తిరిగి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎండి.ఆజామ్, ఉపసర్పంచ్ కంత్రి యాదయ్య, కుమ్మరి సంఘం అధ్యక్షులు గుడికందుల పరుశరాములు, ఉపాధ్యక్షులు కొత్తపల్లి బాల నరసయ్య, ప్రధాన కార్యదర్శి గుడికందుల కనకయ్య, కోశాధికారి రేణిగుంట సత్యనారాయణ, సంఘ సభ్యులు, మహిళలు బంధుమిత్రులు పాల్గొన్నారు.



## మినీమేడారం జాతరను సందర్శించిన డీసీపీ

**చిల్పూర్, జనవరి 25 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం లింగంపల్లిలో ఈనెల 28, 29,30న జరిగే సమ్మక్క సారక్క జాతరను ఆదివారం డీసీపీ రాజమహేంద్రనాయక్ సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు సమకూర్చాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ భీమ్‌శర్మ, ఎస్ఐ సిరిపురం నవీన్‌కుమార్, సమ్మక్క సారక్క చైర్మన్ కందకొలు శ్రీనివాస్, బుచ్చిరాజు, కందకొలు బాలరాజు, రాజు, కమిటీ సభ్యులు గ్రామ నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ.85 కోట్లతో పట్టణ సమగ్రాభివృద్ధి

**-పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో వెనకబడ్డ పట్టణం**
**-ఆరుగ్యారంటీల అమలు విజయవంతం**
**-ప్రజలు కోరుకునే విధంగా పట్టణాభివృద్ధి**
**-నర్సంపేట ఎమ్మెల్యేల దొంతి మాధవరెడ్డి**



నర్సంపేట, జనవరి 25, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడం కోసం రూ.85 కోట్లతో పనులను విజయవంతంగా చేపడుతున్నామని ప్రజలు కోరుకునే విధంగా పట్టణాభివృద్ధి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణాభివృద్ధిలో భాగంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ముందకు సాగుతున్నామని అన్నారు. సుమారు 60వేల జనాభ 41వేల ఓటర్లు కలిగిన నర్సంపేట మహిళలు కోటీశ్వరులు కావాలనే మెప్మా పథకంలో భాగంగా ఇటీవల రూ.60 కోట్ల రుణాలు మంజూరి చేశామని, రూ.కోటి61లక్షల వడ్డీ మాఫీ నగదును అందించామన్నారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో వడ్డీ లేని రుణాలు ఇచ్చామని ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత ప్రతి మహిళా కోటీశ్వరురాలు కావాలనే లక్ష్యంతో అడిగిన వారికి లేకుండా రుణాలు ఇప్పిస్తున్నామన్నారు. ఒక్కో మహిళా రూ.30వేల నుంచి 40వేల వరకు సంపాదించాలని అన్నారు. పట్టణంలో మహిళా బిల్డింగ్ల నిర్మాణం కోసం ఒక్కో భవనానికి రూ.10లక్షలు కేటాయించామన్నారు. అదేవిధంగా ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, ఉచిత కరెంటు ఇస్తున్నామని పట్టణంలో ఇప్పటి వరకు 700 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని మరో 1500 ఇండ్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. రెండో విడుత ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా ఇంటి స్థలంతో పాటు ఇల్లు కూడా మంజూరి చేసి కట్టిస్తామన్నారు. పట్టణంలో ఉన్న రైతులకు కూడా అప్పులు మాఫీ చేసి తిరిగి రుణాలు అందిస్తున్నామని సన్న ధాన్యం బోనస్ కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.22వేల కోట్ల అప్పులు మాఫీ చేశామన్నారు. పట్టణంలో మంచినీటి సరఫరా కోసం గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం క్రిందా రూ.600 కోట్లు వృదా చేసిందన్నారు. పట్టణ ప్రజలందరికి, 360 రోజులు నీరందించాలనే లక్ష్యంతో అమృత్ పథకంలో రూ.32కోట్లతో బోర్లు వేసి నల్లా కనెక్షన్లు ఇప్పిస్తామన్నారు. డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టు పునరుద్ధరణ కోసం రూ.10 కోట్లు కేటాయిస్తామన్నారు. పట్టణంలో మురికి కాల్వలు, సీసీ రోడ్ల నిర్మాణం, స్మశాన వాటికల అభివృద్ధి, పార్కుల అభివృద్ధి కోసం రూ.85 కోట్లతో పనులు ముమ్మరం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ జీవోలు, టెండర్ విధానంతోనే పనులు చేస్తున్నామే తప్పా ప్రతిపక్ష పార్టీలు ఆరోపించినట్లు ఎలాంటి అవకతవకలకు పాల్పడటం లేదన్నారు. జూన్ నెల వరకు నర్సంపేట పట్టణంలో పనులన్ని పూర్తి చేసి అభివృద్ధిని చూపిస్తామన్నారు. అదేవిధంగా ఇంకా మూడు సంవత్సరాల కాలంలో 30 వార్డులను సంపూర్ణంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేసి, మౌళిక వసతుల కల్పనే ధ్యేయంగా ముందుకు పోతామన్నారు. నర్సంపేట పోలీస్టేషన్ నుంచి మాదన్నపేటకు పోయే రోడ్డు నిర్మాణానికి రూ.8 కోట్లు కేటాయించామన్నారు. అదేవిధంగా జయముఖి కళాశాల నుంచి గురిజాల మహేశ్వరం గ్రామాలకు 7 మీటర్ల రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు. అదేవిధంగా నర్సంపేట నుంచి వరంగల్ నాలుగు లైన్ల రోడ్డుతో పాటు పట్టణం నుంచి ఇతర ప్రాంతాలకు పోయే రహదారులను విస్తరిస్తామన్నారు. పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దోచుకున్నారని తాము అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. గత పాలకులు మెడికల్ కళాశాలను అసంపూర్తి పనులు చేస్తే తాము పనులు పూర్తి చేయించి ప్రారంభోత్సవం చేయించామన్నారు. కుమ్మరికుంట పార్కు అభివృద్ధి కోసం రూ.కోటి 25లక్షలు మంజూరి అయ్యాయయన్నారు. రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ను అశోక్నగర్లో నిర్మించేందుకు స్థల సేకరణ చేశామన్నారు. తాను వ్యాపార రిత్యా కాంట్రాక్టు పనులు చేస్తున్నానే తప్పా ఒకరి మీద ఆదారపడే వాన్ని కాదని కమీషన్ల కోసం కక్కృత్తిపడే వ్యక్తిని అసలే కాదన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆరోపనలు చేసే ముందు ఆలోచన చేయాలని సంస్కారవంతమైన ఆరోపణలు చేయాలే తప్పా అడ్డగోలు ఆరోపనలు సరికాదన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో పట్టణ ప్రజలు ఆలోచన చేసి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించాలనే భవిష్యత్లో మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ సొసైటి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, నాయకులు ఎర్ర యాకుబ్రెడ్డి, బండి రమేష్, వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, మహిళా అధ్యక్షురాలు దోని కీర్తన, ములుకల సాంబయ్య, బైరి మొగిళి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రధాని మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట,జనవరి 25,ప్రభాతవార్త



ప్రధాని మంత్రికి బీజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డికృతజ్ఞతలు తెలిపారు.సమ్మక్కసారలమ్మ మహా జాతర కోసం కేంద్ర ప్రభుత్వం తాజాగా 3కోట్ల 70 లక్షల నిధులను విడుదల చేసిన ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలిపారు.ఆదివారం భారతీయ జనతా పార్టీ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో వరంగల్ రోడ్ సర్కిల్లో భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి శ్రేణులుపాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారు మాట్లాడుతూ కేంద్ర పర్యాటక మరియు గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా రూ.3.70 కోట్లను 2026 జనవరి 23న విడుదల చేశాయి.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయి ఈ నిధులను జాతరలో భక్తులకు అవసరమైన కనీస వసతులు, తాత్కాలిక ఏర్పాట్లు మరియు పారిశుధ్య పనుల కోసం వినియోగించనున్నారు. కేంద్ర పర్యాటక శాఖ ఇప్పటికే ఖిగిరిజన సర్క్యూట్ఖి పథకం కింద మేడారం మరియు దాని పరిసర ప్రాంతాల (ములుగు, లక్నవరం, బొగత జలపాతం మొదలైనవి) అభివృద్ధికి సుమారు రూ. 80 కోట్లు వెచ్చించిందని అన్నారు.ఈ కార్యక్రమంలోకాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, సీనియర్ నాయకులు కూనమల్ల పృధ్విరాజ్, కుంభం కోమల్ రెడ్డి, బాల్నే జగన్, పంజాల శ్రీరామ్, జూలూరి మనీష్ గౌడ్,దుగ్యాల సమ్మయ్య,మాజీ కౌన్సిలర్ వీరన్న, మల్యాల సాంబమూర్తి,ఎంపీటీసీ భాషబోయిన రాజు,యువమోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, తాళ్ల పెల్లి రాము, మహిళా మోర్చా నాయకురాలు మార్గ సంధ్యారాణి, ప్రత్యక్ష సింగ్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కందగట్ల నాగరాజు, వరంగంటి రాజ్ కుమర్, బట్టు మదన్,ముత్యాల శ్రీనివాస్,మాస్ శివ, బానోతు రాజేందర్, దొంతరబోయిన రమేష్, చిలువేర్ అన్వేష్, సామల ప్రవీణ్ కుమార్, మాటేటి నాగరాజు, బూరుగు సాయిరాజ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## -జోజిపేట నారాయణతండాలోఓటరు దినోత్సవం

చెన్నారావుపేట,జనవరి 25,ప్రభాతవార్త

మండలంలోని జోజిపేట నారాయణతండా గ్రామంలో ఆదివారం జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు గ్రామ సర్పంచ్ లావుడ్య చందు ఆధ్వర్యంలో ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందన్నారు. అర్హులైన వారందరు ఎన్నికల్లో తమకు నచ్చిన వ్యక్తిని ఎన్నుకోవాలన్నారు. తద్వారా సుపరిపాలన సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీపీవో విజయలక్ష్మి, వార్డు సభ్యులు బానోతు రమేష్, బానోతు రవి, గ్రామ పెద్దలు బాలశౌరయ్య, బిల్యా, దాసయ్య, వీరమ్మ, వాల్య తదితరులు పాల్గొన్నారు.




## ఓటు హక్కు ప్రజలకు వజ్రాయుధం



చెన్నారావుపేట,జనవరి 25,ప్రభాతవార్త

పజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రజలకు వజ్రాయుధం లాంటిదని సర్పంచ్ ననుమాస కర్ణాకర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పాత ముగ్దుంపురం గ్రామపంచాయతీ ఆవరణలో భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజైన జనవరి 25 ను పురస్కరించుకొని జాతీయ ఓటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరులు తన ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయవచ్చని, యువత ఎక్కువ సంఖ్యలో ఓటరుగా నమోదు చేసుకొని బాధ్యతయుతంగా ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అలవాల శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ సుంకరి రాజు,కుల పెద్దమనిషి మేకల స్వామి, యువకులు మాదాసి రమేష్, షేక్ వలి, పాషా, ఖాలే, షేక్ హుస్సేన్, గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ కల్వచర్లసాంబయ్య,నాంపల్లిఐలమల్లు, మేకల రాజు పాల్గొన్నారు.

## ఘనంగా రథసప్తమి పర్వదిన వేడుకలు

నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాలలో రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి వేకువజాము నుండే శివకేశవ ఆలయాలకు భక్తులు పోటెత్తారు గ్రామాలలో రంగవల్లులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాలనీలో మధ్యాహ్నం వేళ (చిత్రన్నం) పెరుగన్నం అనేకరకాల పళ్ళతో సూర్య భగవానునికి ప్రసాదంగా నివేదించారు అనంతరం సూర్య భగవానుని ఆకారంలో వాకిళ్లలో రంగవల్లులను తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని ఒకరికి ఒకరు పసుపు కుంకుమ పండ్లు వాయినంగా ఇచ్చుకున్నారు. మొత్తంగా ఆదివారం రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి.

## ప్రతి వ్యక్తి ఓటు హక్కును వినియోగించుకోవాలి



నల్లబెల్లి, జనవరి 25, ప్రభాతవార్త

18 సంవత్సరాల పైబడిన ప్రతి వ్యక్తి తన ఓటు హక్కును నమోదు చేయించుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని మండల స్థాయి అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఆదివారం జాతీయ ఓటల్ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో వివిధ శాఖల అధికారులు వివిధ కార్యాలయాల సిబ్బంది సర్పంచులు ప్రజా ప్రతినిధులు కేంద్ర రాష్ట్ర ఎన్నికల అధికారుల సూచన మేరకు ఓటర్ నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎక్కువసార్లు ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధ ఓటర్లకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఇటీవల గెలుపొందిన సర్పంచులు ప్రజాప్రతినిధులు ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధిపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మొద్దు

శిలాఫలకాలను ధ్వంసం చేయాల్సిన అవసరం మాకు లేదు..
బీఆర్ఎస్ నేతలు పూటకో మాట మాట్లాడుతూ పబ్బం గడుపుతున్నారు..

**భూపాలపల్లి, జనవరి 25, ప్రభాతవార్త** భూపాలపల్లి మునిసిపాలిటీ అభివృద్ధిపై కొంతమంది బీఆర్ఎస్ నేతలు చేస్తున్న దుష్ప్రచారాలను భూపాలపల్లి ప్రజలు నమ్మొద్దని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు మీకు గుండు సున్నా వేయడం ఖాయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎద్దేవా చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీ లోని సుభాష్ కాలనీ , రాజీవ్ నగర్ కాలనీ లల్లో ఎన్ హెచ్ ఎం నిధులు రూ.40 లక్షలతో కొత్తగా నిర్మించిన పల్లె దవాఖాలను ఈరోజు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ఇతర నేతలు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నేను ఎమ్మెల్యేగా ఉన్న ఈ రెండున్నరేళ్ల కాలంలో చేసిన, చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల మద్దతుతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే ఉద్దేశంతోనే నిరాధార ప్రచారాలు చేస్తున్నారన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పనలో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్షంగా చూస్తుండటంతోనే, రాజకీయ లబ్ధి కోసం కొందరు అసత్య ఆరోపణలకు దిగుతున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, ఆధారాల్లేని ఆరోపణలను ప్రజలు నమ్మబోరని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధి ప్రయాణం ఇలాగే కొనసాగుతుందని, భూపాలపల్లిని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు తాను కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అబద్దాలను ప్రచారం చేస్తూ రాబోయే



మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్న మీకు భూపాలపల్లి మునిసిపాలిటీలోని 30 వార్డుల ప్రజలు తప్పక బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే అన్నారు. భూపాలపల్లి బస్టాండ్ లో మేడారం బస్సు పాయింట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్.....భూపాలపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో మేడారం బస్సు పాయింట్ ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, డిపో మేనేజర్ ఇందూ తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూపాలపల్లి డిపో నుండి మొత్తం 80 సర్వీసులు మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు నడుపుతున్నట్లు తెలిపారు. మొత్తం నాలుగు పాయింట్లు భూపాలపల్లి నుండి 40 బస్సులు, సిరోంచ నుండి 20 బస్సులు, కాటారం నుండి 10 బస్సులు, కాళేశ్వరం నుండి 10 బస్సు సర్వీసులు నడుస్తున్నట్లు తెలిపారు.జాతరకు వెళ్ళే భక్తులు ఆర్టీసీ సేవలు తప్పక సద్వినియోగం చేసుకోవాలన్నారు.పరకాల భూపాలపల్లి డిపోలు సంయుక్తంగా చిట్యాల, గణపురం , రేగొండలో బస్సు పాయింట్లు ఏర్పాటు చేస్తున్నాయని, మేడారం వెళ్లే భక్తులకు మహాలక్ష్మి పథకం కూడా వర్తిస్తుందని భక్తులు అమ్మవార్లను దర్శించుకుని సురక్షితంగా ఇంటికి చేరాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

జయశంకర్ వార్త

## ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు సీఎం సహాయనిధి అండగా నిలుస్తుంది..



**మొగుళ్లపల్లి, జనవరి 25, ప్రభాత వార్త:** ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పెద్ద అండగా నిలుస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. వైద్య చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందిస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు చిట్యాల మండలంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో చిట్యాల, టేకుమట్ల మరియు మొగుళ్ళపల్లి మండలాల్లోని మొత్తం 88 మంది లబ్ధిదారులకు రూ.25,84,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. అర్హులైన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించేందుకు తాను నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అవసరమైన ప్రతి అర్హుడికి సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలను కోరారు.

# విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం అధ్యక్షులుగా కృష్ణమాచార్యులు

**భూపాలపల్లి, జనవరి 25, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ అర్చక పురోహిత సంఘం జిల్లా అధ్యక్షులుగా కొదురుపాక కృష్ణమాచార్యులు ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యవర్గ సమావేశానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కారంపూడి కృష్ణమూర్తి సిద్ధాంతి, ఇతర పెద్దలు గొల్లపల్లి రమణాచార్యులు, అత్తలూరి బాల శంకర శాస్త్రి, వంగల నరహరి శర్మ సమక్షంలో జిల్లా కార్యవర్గమును ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా బలబత్తుల రాజేశ్వర చార్యులు, కోశాధికారిగా తంగేళ్లపల్లి వెంకటేశ్వర చార్యులు, గౌరవ అధ్యక్షులుగా సదానంద చార్యులు, ముఖ్య సలహాదారులుగా కాగితపు శ్రీనివాసచార్యులు, కన్వీనర్ గా కాగితపు వెంకటాచార్యులు, ఉపాధ్యక్షులుగా ప్రవీణ్ చార్యులు, చీర్ల వంజ రమేష్ చార్యులు, ప్రచార కార్యదర్శిగా ఐలాపురం రమణాచార్యులు, కార్యవర్గ



సభ్యులుగా మియాపురం రమేష్ చార్యులు, ముప్పుడోజు లక్ష్మణాచార్యులు, చల్లూరి పవన్, శాస్త్రి సిరిమల్లె అన్వేష్ చార్యులు, తోగిటి శివచార్యులు, నూతి సాంబమూర్తి, అనసూరి రాంబాబు, సంగోజు రవీంద్ర చార్యులు, కాగితపు ముక్తేశ్వర చార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జిల్లా కార్యవర్గాన్ని శాలువాతో ఘనంగా సత్క రించారు. గత 20 సంవత్సరాలుగా పురో హితంలో అపార అనుభవంతో పాటు జిల్లా కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ చతురూప అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులుగా విశేష సేవలుగా అందిస్తున్న కొదురుపాక కృష్ణమాచార్యులును హాజరైన విశ్వబ్రాహ్మణ అర్చక పురోహితులు గుర్తించి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణమాచార్యులు మాట్లాడుతూ జిల్లాలోని విశ్వబ్రాహ్మణ అర్చక పురోహితుల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రకటించారు.

## కుల మతాలకు అతీతంగా అందరూ మసీదును సందర్శించవచ్చన్న ఎమ్మెల్యే...

**మొగుళ్లపల్లి, జనవరి 25, ప్రభాత వార్త:** వేములపల్లి గ్రామంలో మసీదును సందర్శించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. సమాజంలో సామరస్యం, సౌభ్రాతృత్వం మరింత బలపడాలంటే కుల, మత భేదాలు



లేకుండా అందరూ ఒకరికొకరు గౌరవించుకుని, మసీదులను సందర్శించవచ్చని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మసీదు అనేది కేవలం ఒక మతానికి మాత్రమే పరిమితం కాదని, కుల మతాలకు అతీతంగా ఎవరైనా సందర్శించవచ్చని స్పష్టం చేశారు. అన్ని మతాలు శాంతి, మానవత్వం, పరస్పర గౌరవాన్నే బోధిస్తాయని పేర్కొన్నారు.ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించేందుకు ఇటువంటి భావజాలం అవసరమని, భూపాలపల్లి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జీవిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా మత సామరస్యం కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.అనతరం వేములపల్లి సర్పంచ్ అరెల్లి రమేష్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యం.డి.రఫీ, మెట్టుపల్లి సర్పంచ్ మంద సుధాకర్,మాజీ కోఆప్షన్ మెంబర్,సంగి రవి తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి సింగరేణిలో ఘోర ప్రమాదం

గ్రేడర్ ఢీకొని ఎస్వీఈసీ కంపెనీ సూపర్వైజర్ మృతి...
కేటీకే ఓసీపీ 2లో విషాదం..

**భూపాలపల్లి, జనవరి 25, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని సింగరేణి ఏరియాలో ఆదివారం ఉదయం ఘోర ప్రమాదం జరిగింది. కేటీకే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్2లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో జరిగిన ప్రమాదంలో ఎస్వీఈసీ ప్రైవేట్ కంపెనీకి చెందిన సూపర్వైజర్ శ్రీహరి (47) మృతి చెందారు. ఆదివారం ఉదయం శ్రీహరి గనిలో తన విధుల్లో భాగంగా పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ క్రమంలో అక్కడ నడుస్తున్న ఒక గ్రేడర్ వాహనం అదుపుతప్పి శ్రీహరిని బలంగా తాకింది. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్రమైన గాయమై అక్కడికక్కడే కుప్పకూలి పోయారు. ప్రమాదాన్ని గమనించిన తోటి కార్మికులు, అధికారులు వెంటనే స్పందించి శ్రీహరిని ప్రాథమిక చికిత్స నిమిత్తం భూపాలపల్లిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే, అప్పటికే శ్రీహరి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కాగా మృతుడు శ్రీహరి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. బతుకుదెరువు



కోసం ఇక్కడికి వచ్చి ప్రైవేట్ కంపెనీలో సూపర్వైజర్గా పనిచేస్తూ ప్రమాదానికి గురై మరణించడంతో తోటి కార్మికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఇదిలా ఉండగా సింగరేణి యాజమాన్యం ఎస్వీఈసీ కంపెనీ నిర్లక్ష్యం మూలంగా ఈ ప్రమాదం జరిగిందని, ఇందుకు వారు బాధ్యత వహించి శ్రీహరి కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఐఎన్టీయూసీ భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ బి మధుకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి.

..తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్.

**చిట్యాల, జనవరి 25 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎస్సై శ్రావణ్ కుమార్ లు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆదివారం 16వ జాతీయ ఓటర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి యువతి యువకుడు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఓటు అనేది సామాన్యుడు చేతిలో ఆయుధం అన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందని పేర్కొన్నారు. ఓటు హక్కు పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్ ఐ రాజేందర్, జిపిఓ లు రాజు, మధుకర్, వెంకటస్వామి, సాంబయ్య, సాంబయ్య, మోహన్, మొగిలి, శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది రాజు, శశిధర్, రాజేందర్, బి ఎల్ ఓ లు సుజాత, భాగ్యమ్మ, సునీత, ఉప సర్పంచ్ వెంకటేష్,కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయినీలు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మకు ఆదరణ కరువు

- కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా...!
- మాజీ ప్రధాని విగ్రహాన్ని పట్టించుకోని నాయకులు....!
- రంగులు వెలసిపోయిన ఇందిరమ్మ విగ్రహం....!

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 25:**

బయ్యారం మండల కేంద్రంలోని రామాలయ సెంటర్ లో ఇందిరమ్మ విగ్రహం రంగులు వెలసిపోయి అంద వికారంగా దర్శనమివ్వడంతో సొంత పార్టీ నాయకులే ముక్కున వేలేసుకుంటున్నారు.బిఆర్ఎస్ పార్టీ తొమ్మిది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు కూడా ఇందిరమ్మ విగ్రహానికి రంగులు వేయకుండా ఉన్నారని,ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న విగ్రహానికి తుది మెరుగులు దిద్దటం



మరిచిన మండల నాయకులు. దేశంలో దివంగత మాజీ ప్రధానిగా పదవి చేపట్టిన ఇందిరమ్మ దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి ఎన్నో సంస్కరణలు గావించిన గొప్ప మహా నాయకురాలికి మండలంలో కాంగ్రెస్ పార్టీ వర్గ విభేదాలతో పార్టీ అత్యున్నత మహానీయులను కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని ఇందిరమ్మ విగ్రహం చూసి పలువురు చర్చించుకుంటున్నారు.

# ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

**మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి25,ప్రభాతవార్త:**

16వ జాతీయ ఓటరు దినోత్సవం2026 వేడుకలు ఆదివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, సీనియర్, యువ, ఓటర్లు, ఎన్నికల విభాగం సిబ్బంది, అందరితో కలిసి ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా నా భారతదేశం, నా ఓటు, భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు అనే నినాదంతో కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరితో కలిసిఓటరు ప్రతిజ్ఞ చేశారు.అంతకుముందు ఓటు హక్కు వినియోగం నమోదు తదితర ప్రభుత్వం సూచించిన అంశాలపై, స్వయం సహాయక బృందాలు మహిళా సభ్యులు రంగోలి కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు చిన్న పిల్లల స్కిట్స్, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులచే ఓటరు చైతన్యం నమోదు పాటల కార్యక్రమం, సీనియర్ సిటిజన్ ఓటర్లకు సన్మానం, యువ ఓటర్లుగా నమోదు అయిన వారికి ఎపిక్ కార్డ్స్ పంపిణీ, భారత ఎన్నికల సంఘం రూపొందించిన ప్రతి ఒక్క వీడియో తిలకించి, ఓటరు జాబితా ఎన్నికల విభాగం కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. బూత్ లెవెల్ అధికారుల సన్మానం తదితర కార్యక్రమాలతో ఘనంగా వేడుకలను నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల



విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు మధుసూదన రాజు, రాజేశ్వర్, సబిత, మరియాన్న, రాజేంద్రప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, డి ఎం సి విజయ. తహసిల్దార్లు, ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ ఎన్నికల అధికారి అద్వైత్ కుమార్ సింగ్, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో జాతీయ ఓటరు దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు.

# బయ్యారం మండల వ్యవసాయ కార్యాలయం రైతు వేదికలోకి మార్పు

**-మండల వ్యవసాయ అధికారి కే.రాజు**

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 25:**



బయ్యారం మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా ఉన్న మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సరైన మౌలిక వసతులు లేకపోవడం వల్ల ఈ పాత కార్యాలయాన్ని రికార్డులను భద్ర పరచుటకు ఉపయోగించనున్నామని,ప్రస్తుత మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని రైతు వేదికలోకి మార్చడం జరిగిందని వ్యవసాయ అధికారి కే. రాజు ఒక ప్రకటనలో తెలిపారు.కొత్త ప్రాంగణంలో సిబ్బంది, రైతులకు కూర్చునే విధంగా అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని,ఇకపై వ్యవసాయ శాఖకు సంబంధించిన అన్ని సేవలు రైతు వేదిక బయ్యారంలోనే అందించబడతాయని వారు తెలిపారు. రైతులు ఈ మార్పును గమనించి వ్యవసాయ సేవల కోసం రైతు వేదిక ను సంప్రదించాలన్నారు.ఈ మార్పు జనవరి 26,2026 నుండి అమల్లోకి వస్తుందని తెలిపారు.

# ఏబిఎన్,వెంకటకృష్ణ దిష్టి బొమ్మ దగ్ధం

**మహబూబాబాద్ టౌన్,జనవరి 25,ప్రభాత వార్త:**



తెలంగాణ ఉద్యమ సమయం నుండీ నేటి వరకు తెలంగాణ రాష్ట్రం మీద ,బి ఆర్ ఎస్ పార్టీపైన ఆంధ్రజ్యోతి ,ఏబి ఎన్ చానళ్ళు విషము కక్కుతూనే ఉన్నాయని తెలంగాణ ఉద్యమకారుడు రవి కుమార్ అన్నారు. దానిలో భాగంగానే గత రెండు రోజుల క్రితం ఫోన్ ట్యాపింగ్ అంశంలో కేటీఆర్ విచారణపై సమగ్ర వాస్తవాలు లైవ్ డెబిట్ లో ఏ బి ఎన్ ఛానల్ లో ప్రజల ముందు ఉంచుతున్న క్రమంలో ఏ బి ఎన్ ప్రతినిధి వెంకట కృష్ణ ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవిందర్ రావు ని ఎలాగైనా అడ్డుకోవాలని లైవ్ నుండీ పంపాలని ఏదో కుంటి సాకుతో గేట్ అవుట్ మై డెబిట్ అంటూ తనకున్న ఆక్రోశాన్ని చాటుకున్నాడు. దింతో గత రెండు రోజుల నుండీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగ రవిందర్ రావు కి మద్దతుగా ఆంధ్ర ఛానల్ కి వ్యతిరేకంగా ఆనేక నిరసనలు జరిగాయి .దానిలో భాగంగానే నేడు మహబూబాబాద్ లోని కోర్టు సెంటర్లో నాటి తెలంగాణ ఉద్యమకారులు ,బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ఏ బి ఎన్ ,వెంకటకృష్ణ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఎమ్మెల్సీ రవిందర్ రావు కి ఏ బి ఎన్ ఛానల్ ప్రతినిధులు క్షమాపన చెప్పాలని లేదంటే ఇక ఊరుకునేది లేదని హెచ్చరికలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# నూతన రోడ్లకు శంకుస్థాపన చేసిన కొత్తపేట సర్పంచ్

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 25:**



బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ సింగారం 2 ఎస్సీ కాలనీలో ఆదివారం సర్పంచ్ భూక్యా ప్రవీణ్ నాయక్ 30 లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో నూతన రోడ్లకు శంకుస్థాపన చేశారు.అనంతరం సర్పంచ్ భూక్యా ప్రవీణ్ మాట్లాడుతూ ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మంజూరు చేయించిన ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల 30 లక్షల నిధులతో 5 సిసి రోడ్లు, ఒక కాల్వర్ట్ కు గ్రామ ప్రజలు, పాలకవర్గం సమక్షంలో శంకుస్థాపన చేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే కనకయ్యకు,ఎంపీ బలరాం నాయక్ కి సర్పంచ్ కృతజ్ఞతలు తెలియజేశారు.ఇవే కాకుండా ఎమ్మెల్యే సహకారంతో సింగారం2 కాలనీకి కమ్యూనిటీ హాల్ ని మంజూరు చేయిస్తానని,గ్రామానికి ఎలాంటి నిధులు వచ్చిన ముందుగా ఎస్సీ కాలనీలకు ప్రాముఖ్యత ఇస్తామని, దశల వారిగా గ్రామంలో ఉన్న ప్రతి వార్డును అభివృద్ధి చేస్తామని,గ్రామ అభివృద్ధికి వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు భూక్యా శ్రీను,బుజ్జి,పుల్లూరి బాలరాజు,మాతంగి ఉపేందర్,ప్రశాంత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిలకడలేని ప్రజా ప్రతినిధి

- శుక్రవారం బిజెపి,శనివారం కాంగ్రెస్ పార్టీ....!
- ఆదివారం మళ్లీ బిజెపి పార్టీలోకి....!

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 25:**



బయ్యారం మండలంలో నామలపాడు పంచాయతీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఐదో వార్డు సభ్యులు చీమల కృష్ణ శుక్రవారం బిజెపి పార్టీ మండల కార్యదర్శులు ఊకే రాంమూర్తి, తుమ్మల శ్రీనివాస్ సమక్షంలో బీజేపీ చేరారు.శనివారం రోజున జారే సాగర్, ఎల్లబోయిన జంపన్న సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆదివారం మళ్లీ స్వంత పార్టీ బిజెపిలో చేరినట్లు బీజేపీ మండల కార్యదర్శులు, తుమ్మల శ్రీనివాస్,ఊకే రాంమూర్తి మీడియాకు తెలిపారు.మూడు రోజుల్లో రెండు పార్టీలలో చేరడంతో ఈ ప్రజా ప్రతినిధి కి నిలకడ లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు..రేపు మళ్ళీ ఏ పార్టీలో చేరుతాడో అని ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో అడపు జై, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీల ఐక్యవేదిక ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ రామారావు

**బయ్యారం,ప్రభాత వార్త,జనవరి 25:**

బయ్యారం మండలం ఎంపీయుపిఎస్ రంగాపురం పాఠశాలలో సెకండరి గ్రేడ్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న గుగులోత్ రామారావును లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ఆదేశాల మేరకు లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ రామారావును ఉద్యోగుల మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని మండల సమావేశంలో అందజేశారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ నాకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ కుమార్ జాదవ్ కి,రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త రమేష్ నాయక్ నాయకత్వాన్ని జాతి కోసం,జాతి ప్రయోజనాల దృష్ట్యా ఆచరిస్తానని వారికీ కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే లంబాడీల ఐక్య వేదిక లక్ష్యాల కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో బోడ రమేష్,లక్ష్మణరావు,రమేష్,బాలాజీ,కిషన్, నాగరాజు,భానోత్ లింగా,రాంబాబు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు వెనువెంటనే పరిష్కరిస్తా

### కొమ్ములవంచ సర్పంచ్ పుప్పాల రవీందర్

*నరసింహుల పేట జనవరి 25 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న వెనువెంటనే



పరిష్కరిస్తానని కొమ్మలమంచ గ్రామ సర్పంచ్ పుప్పాల రవీందర్ అన్నారు. ఆదివారం ప్రభుత్వ పాఠశాలలో నీటి సమస్య ఉందని తెలియడంతో వెంటనే స్పందించి సొంత నిధులతో బోరింగ్ రిపేరు చేసి నీటి సమస్యను పరిష్కరించి అనంతరం 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా పాఠశాలకు బ్రాండ్ డప్పులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామ్మూర్తి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ఒక ఆయుధం లాంటిది

*నరసింహుల పేట జనవరి 25 ప్రభాతవార్త*

ఓటు హక్కు అనేది ఒక ఆయుధం లాంటిదని పడి పడమటి గూడెం



సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య అన్నారు. ఆదివారం పడమటి గూడెం గ్రామంలో జాతీయ ఓటరు నమోదు దినోత్సవ సందర్భంగా గ్రామ ప్రజలతో ఓటు హక్కు ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిందని దీనిని ప్రతి ఒక్కరు నిజాయితీగా ప్రజల కోసం పనిచేసే వారిని గుర్తించి ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నవీన్ రెడ్డి యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ గౌడ్ గ్రామస్తులు పాపిరెడ్డి ప్రతాపరెడ్డి విజయపాల్ ఉపేందర్ గౌడ్ ప్రభాకర్ సింహాద్రి సోమయ్య రామన్న కమలాకర్ రెడ్డి యాకయ్య పాల్గొన్నారు.

## తెలంగాణ రాజ్యాధికారి పార్టీ మండల యువజ అధ్యక్షులుగా విజయ్ ఎంపి

*నరసింహుల పేట జనవరి 25 ప్రభాతవార్త*

తెలంగాణ రాజ్యాధికారి పార్టీ నర్సింహులపేట మండల యువజన అధ్యక్షులుగా భూక్య విజయ ఎంపిక చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ సమాజ మార్పు కోసం యువతరం రాజకీయాల్లోకి రావాలని తెలంగాణ రాజ్యాధికారి పార్టీ వ్యవస్థాపకులు తీన్మార్ మల్లన్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి పల్లబోయిన అశోక్ ఆదేశాల మేరకు పార్టీలో చేరడం జరిగిందని పార్టీలో చేరిన అనంతరం తనపై ఎంతో నమ్మకంతో యువజన అధ్యక్షులుగా ఎంపిక చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆయన తెలిపారు.



## పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలి

### పకీర తండా సర్పంచ్ కైలా

*నరసింహుల పేట జనవరి 25 ప్రభాతవార్త*



పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని పకీర తండ సర్పంచ్ కైలా రవి నాయక్ అన్నారు. ఆదివారం గ్రామపంచాయతీ పరిధిలోని తండా తండా పలు సమస్యలను గుర్తించి అనంతరం బొడ్డితండలు పకీర తండాలో 87 విద్యుత్ స్తంభాలకు విద్యుత్ లైట్లను ఏర్పాటు చేసి అనంతరం ఆమె మాట్లాడుతూ తండాలో ఉన్నటువంటి సమస్య లను ఎప్పటికప్పుడు గుర్తించి ప్రజలు పాలకవర్గం సహకారంతో గుర్తించిన సమస్యలను విను వెంటనే పరిష్కరిస్తానని గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం తప్పనిసరిగా ఉండాలని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కిషన్ నాయక్ వార్డు నెంబర్లు కవిత లత రెడ్డి సురేష్ రాజేష్ పద్మ తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు పాలకవర్గం సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం సర్పంచ్ ఉప్పలయ్య

*నరసింహుల పేట జనవరి 25 ప్రభాతవార్త*

ప్రజలు పాలకవర్గం సహకారంతో పడమటి గూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దామని సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య అన్నారు.



ఆదివారం గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో పడమటి గూడెం గ్రామంలో సమస్యలన్నిటిని గుర్తించి గుర్తించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ రెడ్డి వార్డు సభ్యులు యాకయ్య వెంకటమ్మ హేమలత యాకన్న సుజాత ఆసియా బేగం స్వామి నాయక్ గ్రామస్తులు ప్రతాపరెడ్డి షాబుద్దీన్ పాపిరెడ్డి సత్తిరెడ్డి ప్రభాకర్ సోమయ్య కమలాకర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## 29 నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

*నరసింహుల పేట జనవరి 25 ప్రభాతవార్త*

మండలంలో జయపురం గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో ఈనెల 29 నుండి సంతాన శ్రీ వేణుగోపాల స్వామి శ్రీ సీతారామస్వామి అధ్యయనోత్సవ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సంతాన వేణుగోపాల స్వామి కమిటీ నిర్వాహకులు తెలిపారు ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ వేణుగోపాలస్వామి సీతారామస్వామి ఆలయ ప్రవేశం చేసిన అనంతరం 30 31న అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఫిబ్రవరి 1న స్వామి వారి కళ్యాణం 2 న హోమో3 న పారువేట చక్రస్థానం బండ్లు తిరిగే కార్యక్రమంతో అనంతరం 4 బ్రహ్మోత్సవాలు ముగింపు ఉంటుందని తెలిపారు.






## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి.....

*తొర్రూరు జనవరి 25 ప్రభాతవార్త*

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని యతీరాజరావు పార్క్ వాకర్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్, సెక్రటరీ ఎ .నాగిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవిగౌడ్ లు అన్నారు జనవరి 26 సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం వాకర్ సభ్యులకు క్రీడా పోటీలను



నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వాన్ని మానసిక ఉల్లసాన్ని పెంపొందిస్తూ వ్యక్తిగత వికాసానికి దోహదపడతాయని అన్నారు నిత్యం క్రీడలు ఆడటం మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యం పెరుగుతుందని అన్నారు అనంతరం వాకర్ అసోసియేషన్ సభ్యులు మహిళలకు పురుషులకు కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, స్కిప్పింగ్, రన్నింగ్, స్పూన్ క్రీడలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ క్రీడలకు ఏనగందుల శ్రీనివాస్ తమ సోదరుడైన సోమనారాయణ జ్ఞాపకార్థం షీల్డు బహుకరించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రీ.యాకన్న మహేష్, మంగమ్మ, షీల్డ్ దాత శ్రీనివాస్, సలహాదరులు ఎంఈఓ బుచ్చయ్య, సోమేశ్వరరావు,బోడ బాలాజీ, రావిశెట్టి వెంకన్న,కృపాకర్ రాజు, గజ్జెల వినోద్ రెడ్డి, మధు,బోలగాని మహేష్ ,రామన్న భాస్కర్ రెడ్డి ,లక్ష్మి ్మ ,చైతన్య, షబానా పాల్గొన్నారు

## తండాల అభివృద్ధికి పెద్దపీఠ : ఎమ్మెల్యే మురళినాయక్

### నల్లగుట్టతండ ఉపసర్పంచ్ తల్లితండ్రుల విగ్ర ఆవిష్కరణ

*నెల్లికుదురు,జనవరి 25, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రభుత్వం తండాలు,పల్లెలు,గ్రామాలు,పట్టణాలు అనే తేడా లేకుండా అభివృద్దే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని స్గానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ అన్నారు.ఆదివారం మండలంలోని నల్లగుట్ట తండాలో రూ.5లక్షలతో తండాకు చెందిన రాజు కొట్టం నుండి భూక్య మోహన్ ఇంటివరకు ఈజిఎస్ నిధుల నుండి చేపడుతున్న 110 మీటర్ల సిసి రొడ్డు పనులను,అతదుపరి నల్లగుట్టతండ ఉప సర్పంచ్ గుగులోతు లక్ష్మన్ సహోదరుడు బిక్షపతి తల్లితండ్రులు గుగలోతు పన్య,మణ్ణి మృతిచెందగా,తల్లితండ్రుల జ్ఞాపకార్దం కూమారులు గుడిని నిర్మించి అందులో ఏర్పాటు చేసిన తల్లితండ్రుల విగ్రహాలను స్దానిక సర్పంచ్ గుగులోతు హేమలతశ్రీను,డిసిసి అధ్యక్షురాలు ఉమామురళినాయక్,డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,మాజీ బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు సత్యపాల్‌రెడిలతోపాటు స్దానిక నాయకులు,ప్రజాప్రతినిధులతో కలిసి రొడ్డు పనులు పారంభించి,విగ్రహాలను ఆవిష్కరించారు.అనంతరం జామతండాలో గుగులోతు లక్ష్మన్ తల్లి మృతిచెందడంతో వారి కుటుంబాన్ని,శ్రీరామగిరిలో ఇటీవల మృతి చెందిన జర్నలిస్టు శ్రీనివాస్ కుటుంబాన్ని,శేషుబాబు మృతి చెందటంతో వారి కుటుంబాన్ని పరామన్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,సర్పంచ్‌లు ఇట్టి లీలాదేవెందర్‌రెడ్డి,గుగులోతు సోమన్న,గుగులోతు అశోక్ నాయకులు ఆకుతోట సతీష్,మద్ది రాజేష్,రావుల సతీష్,మౌనేందర్,బండారి మల్లయ్య,చీకటి జగదీష్,అమృ,అశోక్,కిషన్, వెంకట్‌రెడ్డి, నల్లగుట్టతండ కాంగ్రేస్ గ్రామశాఖ అద్యక్షులు గుగులోతు సురేష్,గుగులోతు రాజునాయక్,ఎస్టీసెల్ మండల అద్యక్షులు శ్రీనివాస్‌నాయక్,





## ఆరోగ్య రక్షణతో పాటు సామాజిక కార్యక్రమాలు

## వాకర్స్ అసోసియేషన్ తీర్మానం

*గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త*

ఆరోగ్య రక్షణకు చేపట్టే కార్యక్రమాలతో పాటు సమాజహిత కార్యక్రమాలను కూడా చేపట్టాలని గూడూరులోని డాక్టర్ అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆరోగ్యమే మహాభాగ్య నినాదంతో మూడేళ్ల క్రితం స్థాపితమైన అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ నాల్గవ వసంతంలోకి అడుగిడుతున్న క్రమంలో చేపట్టిన



మూడవ వార్షికోత్సవ వేడుకను శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ముయ్యబోయిన వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో సభ్యులు ప్రతిపాదించిన సూచనలు, సలహాల మేరకు పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకన్న మాట్లాడుతూ తమ అసోసియేషన్ ఈ సంవత్సరం వాకర్స్ ఇంటర్నేషనల్-303లో సభ్యత్వం పొందడం ఆనందంగా ఉందన్నారు. నాలుగు మాసాల్లో అసోసియేషన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా పూర్తి చేసే దిశగా తాను స్వయంగా భాధ్యత తీసుకుంటామన్నారు. దాతల సహకారం తీసుకొని సముచితమైన రీతిలో కనీసం నెలకొక సామాజిక కార్యక్రమం చెపడతామన్నారు. సమావేశానంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకోగా సభ్యుడు క్రాంతి కూల్‌డ్రింక్స్ యజమాని మచ్చిక మొగిలి తేనేటి విందు ఏర్పాటు చేసారు. అనంతరం పరస్పరం వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముక్తవరం సత్యనారాయణ, ఉపాధక్షులు మండల వెంకటేశ్వర్లు, ఊకె లక్ష్మయ్య, కార్యదర్శులు డాక్టర్ వాంకుడోతు గోపినాథ్, పెనుక ప్రభాకర్, నూనావత్ వీరన్న, కోషాధికారి బత్తుల శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు కన్న వెంకటేశ్వర్లు, సంగెపు స్వామి, అయిలబోయిన వీరయ్య, బుర్రి కొమురయ్య, బట్టు సారయ్య, గజ్జి మల్లయ్య, బెజ్జం రమేష్, మడిపెద్ది భాస్కర్, అసోసియేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

## వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలి

*గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త*

గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని(సిహెచ్‌సి) వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలని సిపిఎం గూడూరు ఏరియా కమిటీ కార్యదర్శి నక్క సైదులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. గూడూరులో 30 పడకల సామర్థ్యంతో నిర్వహిస్తున్న సిహెచ్‌సిని ఆదివారం సిపిఎం బృందం సందర్శించి అక్కడి పరిస్థితులపై వివరాలు సేకరించింది. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాలకు ఏకైక పెద్ద దిక్కుగా ఉన్న గూడూరు సిహెచ్‌సి ద్వారా పూర్తి స్థాయిలో వైద్యసేవలు అందడం లేదన్నారు. ఆసుపత్రికి అవసరమైన సంఖ్యలో వైద్యులు, సిబ్బంది లేకపోవడం వల్ల వైద్యం కోసం రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆసుపత్రికి ఒకే మత్తు డాక్టర్ అందుబాటులో ఉన్నందున మరో ఇద్దరు మత్తు డాక్టర్లను, ముగ్గురు జనరల్ ఫిజిషియన్స్‌ను, స్పెషలిస్టు డాక్టర్లను నియమించే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సరైన సదుపాయాలు, వసతులు ఏర్పాటు చేయాలని, అన్ని జబ్బులను నిర్ధారించే పరికరాలను అందుబాటులోకి తేవాలని, రోగుల రద్దీ ధృష్ట్యా 30 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఆలయ గర్భగుడిలోకి సూర్య కిరణాలు

## రథసప్తమి వేళ అద్భుత ఘట్టం

*గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త*

సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే మకర సంక్రమణ ప్రారంభవేళ జరుపుకునే రథసప్తమి పర్వదినం రోజు గూడూరులోని శ్రీలక్ష్మీనారా



యణస్వామి ఆలయంలో అధ్బుత ఘట్టం చోటు చేసుకుంది. మకర సంక్రమణాన్ని పురస్కరించుకొని మాఘ శుక్ల సప్తమి రోజు రథసప్తమి పేరుతో వేడుకలు జరపుకోవడం ఆనవాయితి. ఆరోజు హిందూ కుటుంబాలు సూర్యారాధనకు ప్రాధాన్యతనిస్తాయి. ఇలాంటి ప్రత్యేకమైన రోజున వేకువజామునే సంధ్యవేళ సూర్యభగవానుడి లేత కిరణాలు ఆలయ గర్భగుడిలోకి ప్రవేశించి శ్రీమన్నారాయణుడి పాదాలను తాకాయి. సూర్యుని జన్మదినంగా చెప్పుకునే రథసప్తమి సందర్భంగా అన్ని వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించడం సర్వసాధారణం కాగా ఏకంగా సూర్య కిరణాలు ఆలయ గర్భగుడిలో పడిన అద్భుత దృశ్యం ఇక్కడ భక్తులను, అర్చకులను ఎంతగానో పులకింపజేసింది.

## రైస్‌మిల్లర్స్ జిల్లా ఉపాధ్యక్షుడికి సన్మానం

*గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త*

రైస్‌మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లాశాఖ ఉపాధ్యక్షుడిగా నియామకమైన మండలంలోని తీగలవేణి గ్రామానికి చెందిన బిఆర్ఎస్



మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డిని ఆ పార్టీ నాయకులు పలువురు అభినందించారు. అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమైన వెంకటకృష్ణారెడ్డి ఆదివారం భాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో ఆయనను కలిసిన నాయకులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి బానోతు నర్సింహనాయక్, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి రహీంపాషా, లీగల్‌సెల్ కన్వీనర్ భూక్య సురేష్‌నాయక్, తాళ్లపాటితండ సర్పంచ్ రమేష్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ముగిసిన వన్యప్రాణుల గణన

*గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త*

దేశ వ్యాప్తంగా చేపట్టిన వన్యప్రాణుల గణన కార్యక్రమంలో భాగంగా గూడూరు వన్యప్రాణి విభాగం డివిజన్‌లో కూడా ఆరు రోజుల పాటు నిర్వహించిన సర్వే ఆదివారం నాటితో ముగిసింది. డివిజన్ పరిధిలోని మూడు రేంజ్‌లలోని 103 బీట్లలో 180 మంది అటవీ అధికారులు, సిబ్బంది ఈ జంతు గణన ప్రక్రియలో పాల్గొన్నారు. ఇందులో గూడూరు రెంజిలో విస్తరించి ఉన్న అడువుల్లోని 26 బీట్లలో ఈ అటవీ జంతువుల గణన కొనసాగింది. ఈనెల 20 నుండి ఈ సర్వే ప్రారంభం కాగా మొదటి మూడు రోజులు ట్రయల్ ప్రక్రియ ద్వారా, తర్వాత మూడు రోజులు ట్రాన్సాక్ట్ లైనింగ్ విధానం ద్వారా సర్వే నిర్వహించారు. అడవుల్లో ఉండే మాంసాహార జంతువులు, శాఖాహార జంతువుల కదలికలను ఈ రెండు విధానాల ద్వారా గుర్తించడంతో పాటు అటవీ సాంద్రత, చెట్ల పెరుగుదల, విస్తృతిపై కూడా ఈ సర్వే జరిగింది. సర్వేలో పాల్గొన్న అటవీ అధికారులు, సిబ్బంది ఏరోజుకారోజు తాము సేకరించిన వివరాలను అటవీశాఖ రూపొందించిన ప్రత్యేక యాప్‌లో పొందుపరిచారు. ఈ సర్వే ద్వారా ప్రాథమిక అంచనా ప్రకారం గూడూరు డివిజన్ అడవుల్లో గతంలో కన్నా వన్యప్రాణుల సంఖ్యతో పాటు అడవుల పెరుగుదలను కూడా గుర్తించినట్లు తెలుస్తున్నది. అయితే వన్యప్రాణుల సంఖ్యకు సంబంధించి మరో రెండు రోజుల్లో అధికారిక లెక్కలు పూర్తి స్థాయిలో వెల్లడి కానున్నట్లు తెలుస్తున్నది.






## బి ఎల్ ఓ లకు ప్రశంస పత్రాలు అందజేత

*గంగారం జనవరి 25,ప్రభాతవార్త*

మండలంలోని జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక సర్పంచ్



ఎలక్షన్లలో బి ఎల్ ఓ లు చేసిన సేవలకు గాను, జిల్లా లో ఉత్తమ ప్రశంసా పత్రాన్ని కోడిశా మిట్ట, బి ఎల్ ఓ కన్నయ్య,ములుగు జిల్లా అధికారి చేతుల మీద ప్రశంసా పత్రం అందుకోగా మండల పరిధిలో గంగారం గ్రామం కు చెందిన బిఎల్ ఓ,శ్రీకళకు , ఉత్తమ ప్రశంసా పత్రం ను మండల తహసిల్దార్ బాలకిషన్ గంగారం సర్పంచ్ జేజ్జరీ రాము అందజేశారు

## బాధిత కుటుంబానికి సర్పంచ్ భరోసా

*కొత్తగూడ, జనవరి 25, ప్రభాత వార్త*

కొత్తగూడ శివారు గాంధీనగర్ గ్రామానికి చెందిన గుగులోతు మంజూల



ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను సర్పంచ్ మల్లెల భాగ్యమ్మ మాజీ సర్పంచ్ మల్లెల రణధీర్ లు పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు క్షణికావేశంలో ఆత్మహాత్యకు పాల్పడి పిల్లల జీవితాలు ఆగం చేయవద్దని అన్నారు. కుటుంబ సభ్యులకు బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. తల్లి లేని ఆ పిల్లల చదువుల విషయం లో వారి కుటుంబానికీ అండగా ఉంటామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల బాబు, తాటి అనిల్, ఎస్ టీ సెల్ అధ్యక్షులు బోడ ఈర్య, కంగాల నాగేశ్వరావు, మల్లెల సారయ్య, గుగులోత్ రాజ్ కుమార్, గమ్మ, పస్తాం బుజంగం, అరుణ, ఈర్య, చక్రమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

## గూడూరు తహసిల్దార్‌కు ప్రశంసాపత్రం

*గూడూరు, జనవరి 25, ప్రభాతవార్త*

జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు తహసిల్దార్ నాగభవానికి జిల్లా కలెక్టర్ ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రం అందజేసారు. అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి(ఎఇఆర్ఓ)గా మండలంలో ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమాలకు సంబంధించి గతంలో కన్నా ఉత్తమ ఫలితాలు సాధించిన నేపథ్యంలో తహసిల్దార్ నాగభవాని సేవలను ప్రశంసిస్తూ ఉత్తమ అధికారిగా ఎంపిక చేసారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



అద్వైత్ కుమార్ సింగ్ తహసిల్దార్ నాగభవానికి ప్రశంసాపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్ ఆవిష్కరించిన వై బ్రాంట్ అకాడమీ ఎండి రాజేందర్ రెడ్డి

**జనవరి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

వార్త పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను హనుమకొండ వై బ్రాంట్ ఎడ్యుకేషన్ కాలేజీ లో వై బ్రాంట్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం సమాజ హితాన్ని చాటి చెప్పే వార్తలు అందిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందుతున్న వార్తాపత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కీలకపాత్ర వహించిన వార్తాపత్రికకు, నిజాన్ని నిర్భయంగా నిత్యం ప్రజా సమస్యలపై తమ పత్రిక ద్వారా తెలియజేస్తున్నా వార్త రిపోర్టర్లకు, వార్త యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో వై బ్రాంట్ ఏఓ రఘుపతి, వార్త హనుమకొండ టౌన్ రిపోర్టర్ మొగిలి శ్రీనివాసరావు, కాలేజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాజిపేట్ బస్ ప్రాంగణాన్ని ప్రారంభించిన కాజిపేట్ ఎస్.హెచ్.ఓ,ఎం.సుధాకర్ రెడ్డి

**కాజిపేట్ జనవరి25(ప్రభాతవార్త)**

ఆసియాఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర భారతదేశంలో ని తెలంగాణ రాష్ట్రంలో రెండు సంవత్సరాలకొకసారి నిర్వహించబడుతున్న మేడారం సమ్మక్క సారలజ్మాతరకు,కాజీపేట రైల్వే జంక్షన్ పరిసర ప్రాంతాలు కాజీపేట రైల్వే స్టేషన్ కు రైలు ప్రయాణం ద్వారా వచ్చేటువంటి ప్రయాణికుల సౌకర్యార్థం కోసం టీజీఎస్ ఆర్టీసీ,వరంగల్2 డిపో వారిచే కాజీపేట రైల్వే స్టేడియం నుండి మేడారం సమ్మక్క సారమ్మ జాతర వెళ్లే ప్రయానికుల కోసం బస్సులను ఆపరేట్ చేసేటువంటిక్యాంపును(బస్ ప్రాంగణం ను)కాజిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్. హెచ్. ఓ,ఎం.సుధాకర్ రెడ్డి,ఎస్ఐ.నవీన్ కుమార్, కాజిపేట్ రైల్వే స్టేడియం ఇంచార్జ్ ఎస్.సి రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ సెక్రెటరీ దేవులపల్లిరాఘవేందర్,డిపో మేనేజర్ ఎం.రవిచంద్ర, ఆధ్వర్యంలో బస్ ప్రాంగణం ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో రైల్వే







జనరల్ ఇన్స్టిట్యూట్ ట్రెజరర్, జి.రాజేశ్వర్ రావు, కమిటీ సభ్యులు దారావత్. రఘు, తెలంగాణ రైల్వే జేఏసీ, ఛైర్మెన్ కోండ్ర. నర్సింగారావు, టి.జి .ఎస్. ఆర్.టి.సి,అసిస్టెంట్ మేనేజర్ భవాని, టీజీ,బై రీ.రవీందర్ క్యాంపు ఇన్చార్జులు సిబ్బంది పాల్గొన్నారు.డబ్ల్యూ జి ఎల్ 2 డి.ఎం,రవిచందర్ మాట్లాడుతూ ఇట్టి అవకా శాన్నివిని యోగించుకోవాల్సిందిగా చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు మేడారం జాతర సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే స్పెషల్ రైళ్లు వేసిన కారణంగా రైలు ప్రయాణికులు హన్మకొండ బస్టాండ్ వరకు వెళ్లకుండా కాజిపేట్ రైల్వే స్టేషన్ సమీపంలోని 24 గంటల ప్రయాణ సౌకర్యాన్ని ఈ బస్ ప్రాంగణం ద్వారా వినియోగించుకోని సురక్షి తమైన ప్రయాణం చేయగలరని కోరారు.అలాగే ఆంధ్రప్రదేశ్ నుండి వరంగల్, కాజిపేట్ వరకు కూడా మేడారం జాతర ప్రత్యేక రైళ్లు వేయాలి.చాలా మంది ఆంధ్ర ప్రజానీకం కూడా మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు వస్తారు వారి ప్రయోజనాలకోసం విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి నుండి కూడా ప్రత్యేక రైళ్లు కూడా వేయాలని వారు కోరారు.మేడారం జాతరకు వెళ్లే భక్తులకు టికెట్ ధర 250/రూపాయలు,హాఫ్ టికెట్ 150/మహిళలకు ఉచితంగా రవాణానునిర్ణయించారు. వారి సౌకర్యర్థం,మంచినీరు, మెడికల్ క్యాంపు, టాయిలెట్స్, క్యూ లైన్లు, ఏర్పాట్లు చేసినట్టుగా బైరి.రవీందర్ తెలిపారు.

## కరాటే పోటీలలో అల్‌నూర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభా

**జనవరి25(ప్రభాతవార్త)**



అల్‌నూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి ఓపెన్ కరాటేఛాంపియన్‌షిప్(కటా ఈవెంట్)లో బంగారు పతకాల ుసాధించారు.ఎండీ అఫియా సమ్రీన్ (5వతరగతి),సిద్రా ఫాతిమా (5తరగతి),అనమ్,మెహ్రీన్(5వతరగతి), ఆయేషా సిద్ధికా(5 తరగతి),మొహమ్మద్,జకీరుద్దీన్(4వతరగతి)మొహమ్మద్ జుల్కర్‌నైన్(4వ తరగతి) ప్రిన్సిపాల్,రిజ్వానా విద్యార్థుల క్రమశిక్షణ, అంకితభావం అద్భుతమైన ప్రదర్శనకు విద్యార్థులను అభినందించారు.ఈ కార యక్రమంలో,కరాటే,కోచ్,మహమ్మద్.అన్వర్,తల్లిదండ్రులు, స్కూలు పద్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎసిపి ప్రశాంత్ రెడ్డి



**భీమదేవరపల్లి: జనవరి 25 (ప్రభాత వార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సమ్మక్క సరళమ్మ జాతర ఏర్పాట్లను కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి పరిశీలించారు. అనంతరం చైర్మన్ జక్కుల ఐలయ్య, గ్రామ సర్పంచ్ ప్రమోద్ రెడ్డి లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత44 సంవత్సరాల నుండి సమ్మక్క జాతర ఎంతో విశిష్టత ఉందని జాతర పనులు నూతన చైర్మన్ ,సర్పంచ్, ధర్మకర్తలు ఆధ్వర్యంలో వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నీటి వసతి, విద్యుత్ వసతి, మొబైల్ టాయిలెట్స్ , త్రాగునీరు సౌకర్యం కల్పించడం జరిగిందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, వంగర ఎస్సై దివ్య, హనుమకొండ రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆదరి రవీందర్, జక్కుల అనిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి

**భీమదేవరపల్లి:జనవరి 25(ప్రభాత వార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లో ఈ నెల 28 నుంచి 31 వరకు సమ్మక్క సారలమ్మ జాతర జరుగనుంది. కొత్తకొండ సమ్మక్క సారలమ్మ జాతర గోడపత్రికను తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని సమ్మక్క సారలమ్మ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, కమిటీ సభ్యులకు మంత్రి సూచించాడు. తల్లుల గద్దెల వద్ద జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని , భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ ,భద్రత వంటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి



సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో వీరభద్రస్వామి ఆలయ ఈవో పి కిషన్ రావు, కొత్తకొండ గ్రామ సర్పంచ్ రమా రమేష్, ఉప సర్పంచ్ యాదగిరి, జాతర కమిటీ సభ్యులు , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధమల్ల వెంకటేష్ , కాంగ్రెస్ నాయకులు పిడిశెట్టి కనకయ్య, పూదరి రవీందర్ , అంచురి సదానందం, బిఆర్ఎస్ నాయకులు మాడిశెట్టి కుమారస్వామి, బుర్ర రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన అరూరి

**కాజీపేట్ జనవరి25(ప్రభాతవార్త)**

వర్ధన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ కాజీపేట మండలం 44వ డివిజన్ పరిధిలోని బట్టుపల్లి గ్రామానికి చెందిన ఎల్లావుల.శంకర్, ఇటీవల మరణించగా వారి నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరావర్శించిన, ధైర్యం చెప్పిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ,శాసనసభ్యులు,అరూరి.రమేష్ ఈ కార్యక్రమంలో బిజెపికార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఔదార్యం చాటుకున్న అంబేద్కర్ యూత్ సభ్యులు

**ఆత్మకూర్ ప్రభాతవార్త జనవరి 25**

మండలంలోని నీరుకుల్లా గ్రామానికి చెందిన అర్షం ప్రభాకర్ ఇటీవల మరణించగా, ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు అంబేద్కర్ యూత్ సభ్యులు ముందుకు వచ్చారు. బాధిత కుటుంబానికి సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ యూత్ సభ్యులు మాట్లాడుతూ, కష్టకాలంలో పేద కుటుంబాలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని పేర్కొన్నారు. అంబేద్కర్ యూత్ సభ్యుల సేవాభావాన్ని గ్రామ ప్రజలు అభినందించారు.



## జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి

మంత్రి పొన్నం

**భీమదేవరపల్లి:జనవరి 25(ప్రభాత వార్త)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లో ఈ నెల 28 నుంచి 31 వరకు సమ్మక్క సారలమ్మ జాతర జరుగనుంది. కొత్తకొండ సమ్మక్క సారలమ్మ జాతర గోడపత్రికను తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని సమ్మక్క సారలమ్మ చైర్మన్ లక్ష్మణ్ నాయక్, కమిటీ సభ్యులకు మంత్రి సూచించాడు. తల్లుల గద్దెల వద్ద జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని , భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ ,భద్రత వంటి ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి



సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రస్వామి ఆలయ ఈవో పి కిషన్ రావు, కొత్తకొండ గ్రామ సర్పంచ్ రమా రమేష్, ఉప సర్పంచ్ యాదగిరి, జాతర కమిటీ సభ్యులు , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సిద్ధమల్ల వెంకటేష్ , కాంగ్రెస్ నాయకులు పిడిశెట్టి కనకయ్య, పూదరి రవీందర్ , అంచురి సదానందం, బిఆర్ఎస్ నాయకులు మాడిశెట్టి కుమారస్వామి, బుర్ర రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో ప్రధాన పాత్ర సెక్యూరిటీ సిబ్బందిదే

**ఆర్టిసి సెక్యూరిటీ సిబ్బందికి దశా, దిశా నిర్దేశించిన ఆర్టీసీ జెడి నర్మదా ఐపీఎస**

**జనవరి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఆదివారం హనుమకొండ ములుగు రోడ్డు లోని ఆర్టీసీ జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ సెక్యూరిటీ సిబ్బందికి దశ దిశ నిర్దేశించడానికి ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ నర్మదా ఐపీఎస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మేడారం జాతరలో ప్రధానంగా సెక్యూరిటీ విధుల గురించి దశ దిశ నిర్దేశించారు. జాతరలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు, అసౌకర్యం కలకుండా ఉండాలని శాంతి భద్రత విషయంలో ఎప్పటికప్పుడు ఎలర్ట్ గా ఉండాలని రాష్ట్రంలోని ఆర్టీసీ భద్రతా విభాగం సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. జాతర విజయవంతం చేయడానికి సెక్యూరిటీ విభాగం కి రోల్ అని అన్నారు. ఎవరికి కేటాయించిన ప్రాంతాల్లో వారు విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అనంతరం సెక్యూరిటీ విభాగం విధులకు సంబంధించి నియమాలు, సూచనలు, తదితర అంశాలపై కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ ఆర్టీసీకి మూల స్తంభం



సెక్యూరిటీ విభాగమని అన్నారు. సెక్యూరిటీ విభాగం తమ విధులు సక్రమంగా చేసినట్లయితే జాతర విజయవంతం అవుతుందని జాతరలో కీలక పాత్ర సెక్యూరిటీ సిబ్బంది దేనని అన్నారు. జాతర ప్రయాణికులు క్షేమంగా ఇల్లు చేరడానికి ముఖ్య పాత్ర సెక్యూరిటీ సిబ్బందిదే అని అన్నారు. జాతర విజయవంతం చేయడానికి రాష్ట్ర సెక్యూరిటీ సిబ్బంది పూర్తి అలర్ట్ గా ఉండి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) భానుకిరణ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్, కరీంనగర్ జోన్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ రవీందర్, సెక్యూరిటీ సబ్ ఇన్స్పెక్టర్ రత్నం కోటాజి తదితరులు పాల్గొన్నారు.

## కంటత్మకూర్ అమ్మవారి అభివృద్ధి పనులకు అడ్డంకులు

**నడికూడ, జనవరి 25 (ప్రభత వార్త**

:మండలం కంటత్మకూర్ సమ్మక్క సారలమ్మ అమ్మవారి జాతర అభివృద్ధి పనులకు పరకాల అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డిఆదేశాల మేరకు నడి కూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ అధ్యక్షతన గ్రామ సర్పంచి కొంగంటి తిరుపతి అమ్మవారి ఆలయ చైర్మన్ సమక్షంలో ప్రధాన రహదారి నుండి అమ్మవారి గద్దెల వరకు కంటత్మకూరు గ్రామ శివారులోని పట్టా పాస్ బుక్కు భూమి గలిగిన ఒక ఆసామి భూమిలో మొరం తీసుకువచ్చి రహదారిపై మొరం పోస్టు గుంతలను చదును చేస్తుంటే కొందరు ఓర్వలేని నీచపు రాజకీయ నాయకులు వారి మాయమాటలతో ఓ పిడిఎఫ్ పత్రిక విలేఖరి ఎమ్మెల్యే పై కాంగ్రెస్ నాయకులపై బురదజల్లే వార్తలు రాయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ పలువురు ప్రజాప్రతినిధులు ఖండించారు వాస్తవాలు



అవాస్తవాలు తెలుసుకొని వార్తలు ప్రచురించాలని పత్రికా ముసుగులో అవాస్తవాలు రాస్తూ ప్రజాప్రతినిధులపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తూ బెదిరిస్తూ పైసా డిమాండ్ చేయడం పత్రిక విలువలను భంగం కలిగిస్తున్నట్లు ఉంటుందని పత్రికలైన ఎలక్ట్రానిక్ మీడియా అయిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు అపూర్వమైన అభిమానం ఉంటుందని ఏదో నచ్చినట్లు రాసుకుంటూ కాంగ్రెస్ పార్టీ నేతలపై నాయకులపై ఇష్టం వచ్చినట్లు రాస్తే సరైనది కాదు అని మరోసారి ఇలా రాస్తే సహించేది లేదు అని ఈ వార్తను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.

## వరంగల్ లో దళిత కార్యకర్తపై రాజకీయ కక్షసాధింపు

**జనవరి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

వరంగల్ నగరానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ 29వ డివిజన్ అధ్యక్షుడు, దళిత సామాజికవర్గానికి చెందిన కొడకండ్ల సదాంత్పై అధికార పక్షం కక్షపూరితంగా వ్యవహరించడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రంగా ఖండించారు. ఆదివారం నాడు హైదరాబాద్ నందినగర్ నివాసంలో బాధితుడు సదాంత్, రాజ్యసభ్య సభ్యులు వద్దిరాజ్ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మరియు దోమ రమేష్‌లతో కలిసి కేటీఆర్ ని కలవగా, స్థానిక కాంగ్రెస్ నాయకత్వం మరియు మున్సిపల్ అధికారులు కలిసి తనను ఎలా ఇబ్బందులకు గురిచేస్తున్నారో వివరించారు. వరంగల్ భద్రకాళి ఆలయం సమీపంలోని ఒక ప్రైవేట్ స్థలంలో తాను నివాసం ఉంటూ, వ్యాపారం కోసం నిర్మించుకున్న షెడ్డును ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అధికారులు ధ్వంసం చేశారని సదానందం ఆవేదన వ్యక్తం చేశారు. తాను క్రమం తప్పకుండా కరెంట్ బిల్లులు చెల్లిస్తున్నానని, ట్రేడ్ లైసెన్స్ మరియు లీజ్ అగ్రిమెంట్ వంటి అన్ని ఆధారాలు ఉన్నప్పటికీ, తెల్లవారుజామున 5:30 గంటలకే మూడు జెసిబిలతో వచ్చి అక్రమంగా కూల్చివేశారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో యాక్టివ్‌గా ఉంటున్నందునే స్థానిక ఎమ్మెల్యే, మేయర్ ఒత్తిడితో అధికారులు ఈ దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆయన కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్ ఒక దళిత బిడ్డను లక్ష్యంగా చేసుకుని, ప్రభుత్వ యంత్రాంగాన్ని అడ్డుపెట్టుకొని వేధింపులకు గురిచేయడం అన్యాయమని, ఈ విషయంలో బాధితుడి హక్కులను కాపాడానికి పోరాడుతాం అని తెలిపారు. పార్టీ కార్యకర్తగా సదాంత్ కు బీఆర్ఎస్ పూర్తి అండగా ఉంటుందని, అధికారుల తీరుపై చట్టపరంగా పోరాడుతామని కేటీఆర్ స్పష్టం చేశారు.



## డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్జక్కుల.రవీందర్ యాదవ్



**కాజిపేట్ జనవరి25(ప్రభాతవార్త)**

కాజీపేటరహమత్‌నగర్, 62వడివిజన్ మురికికుంసమస్య, జక్కుల. రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ చొరవతో బయటపడిన డ్రైనేజ్ వాటర్ రహమత్ నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ, సోమిడి విష్ణుపురి మీదుగా వెళ్లే డ్రైనేజ్ వాటర్ అవుట్లెట్ను ఎఫ్.సి.ఐ గోదాముల అధికారులు మూసివేయడం వల్ల కాలనీలో మురికినీటి సమస్య తీవ్రంగా మారి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. ఈ సమస్యను జక్కుల. రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్, ఆధ్వర్యంలో నాయకుడు పశ్చిమ ఎమ్మెల్యే, నాయిని. రాజేందర్ రెడ్డి దృష్టికి, జి డబ్ల్యూ ఎంసీ కమిషనర్ హనుమకొండ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లడంతో పాటు, పార్లమెంట్ సభ్యుల ద్వారా కూడా నేరుగా సంబంధిత అధికారులకు తెలుపగా దీని ఫలితంగా ఆలస్యమైనప్పటికీ మురికికుంట సమస్యకు పరిష్కారం లభించిందని, ఇందుకు జక్కుల. రవీందర్ యాదవ్ కు కాలనీవాసులు తమ సమస్య పరిష్కారమైనందుకు కార్పొరేటర్ కి కృతజ్ఞత తెలిపి సంతోషం వ్యక్తం చేశారు, రహమత్ నగర్ కాలనీ అభివృద్ధి కోసం 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ. డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికితీసుకురావాలన్నారు. సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు.

## రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బి యల్ ఏఫ్ పోటీబి ఎల్ ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి

**జనవరి 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ( బి ఎల్ ఎఫ్) 7వ ఆవిర్భావ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి బి ఎల్ ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాస్ సావిత్రి, నీల రవీందర్ లు పూల మాల వేసి నివాళ్ళు అర్పించారు.. మెజారిటీ ప్రజలు ఉత్పత్తి లో ప్రధానమైన అప్పటికి బనియా కులం చేతిలో దోపిడీ కి గురి అవుతున్నారు అని ఈ వ్యత్యాసం రావడానికి దేశం లో కుల వ్యవస్థ ప్రధానం అని ఇది పోవాలంటే బహుజనులు ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఆదిమ సమాజంలో లేని కులం వృత్తులు అభివృద్ధి చెందిన తరువాత చేసే వృత్తి బట్టి దోపిడీ, లింగం దోపిడీ అసమానతలు బాగా అభివృద్ధి చెందినాయని వీటికి వ్యతిరేకంగా సామాజిక అణిచివేత కు బలి అవుతున్న బహుజనులు ,దోపిడీ కి వ్యతిరేకంగా పోరాడుతున్న వామపక్ష పార్టీలు ఒకే శక్తి గా బహుజన లెఫ్ట్ ఫ్రంట్ లో భాగస్వాములు అయి రాజ్యాధికారం సాధించాలని అన్నారు. గ్రామీణ వ్యవస్థ లో ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయి అని మారిన ఆ ఆర్థిక సంబంధాలు బట్టి కమ్యూనిస్టు పార్టీలు వర్గ పోరాటాల వ్యూహం లో ఎత్తుగడలు మార్చుకొని పూలే, పేరియార్, అంబేద్కర్ లను స్ఫూర్తి గా తీసుకుని వర్గపోరాట స్ఫూర్తి ప్రదాత అయిన మార్క్సిజం ను సమ్మిళితం చేసుకుని కుల వర్గ జమిలి సిద్ధాంతాన్ని బలోపేతం చేయడం ద్వారా మాత్రమే దేశంలో మతోన్మాద ఫాసిస్టు బిజెపి ని ఎదుర్కోవటం సాధ్యం అవుతుంది అని అన్నారు. కాంగ్రెస్, బి ఆర్ యస్ లకు, బి జెపి ఆర్ యస్ యస్ లను ఎదుర్కొనే సిద్ధాంతం లేదు, అది కేవలం కమ్యూనిస్టు అంబేద్కర్ వాదులకు మాత్రమే సిద్ధాంతం ఉంది అని అన్నారు. కార్యక్రమంలో ఏ ఐ కె ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏ ఐ సి టి యూ జిల్లా కార్యదర్శి మొగిలి శ్రీనివాస్ రావు, కూతురు ఇంద్రారెడ్డి, చీపురు ఓదయ్య, బి ఎల్ ఎఫ్ నాయకులు కునురూ వెంకటేశ్వర్లు, కర్ర సీతారాం రెడ్డి, మటెడ మొగిలి అరురీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఈసీ మెంబర్ గా గారె గణేష్

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 25**

మహబూబాబాద్ జిల్లా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఈసీ మెంబరుగా మండల కేంద్రానికి చెందిన గారె గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఓలం కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి నాళ్ళ వెంకటేశ్వర్లు, కోశాధికారి చిలంచర్ల సతీష్ ఈసీ మెంబరుగా ఎన్నికైన గణేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. రైస్ మిల్లులు అంటే యంత్రాల సమూహం కాదని రైతన్న కష్టాని ఫలాలుగా మార్చే సంపద బాండాగరాలని తెలిపారు. కర్షకులు కళ్ళల్లో ఆనందం నింపడానికి రైస్ మిల్లర్లు తాపత్రయపడుతుంటారని వ్యాఖ్యానించారు. నాపై నమ్మకంతో జిల్లా ఈసీ మెంబరుగా ఎన్నుకున్న పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతూ అసోసియేషన్ బరోపేతానికి తన వంతు



కృషి చేస్తానని తెలిపారు. తదుపరి మండల కేంద్రానికి చెందిన పలువురు అతనికి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరను విజయవంతం చేద్దాం

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**ఆత్మకూరు, జనవరి 25 (ప్రభాత వార్త)**

:పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని అగ్రంపహాడ్ శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతరను శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.ఆదివారం అగ్రంపహాడ్‌లో జరిగిన శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ మరియు పాలకమండలి



సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి జాతర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర చైర్మన్‌గా వంచ రంగారెడ్డి, డైరెక్టర్లు, అభివృద్ధి కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ జాతర పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేసి జాతరను విజయవంతం చేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తాగునీరు, వైద్య సదుపాయాలు, పారిశుధ్యం, విద్యుత్, భక్తుల రాకపోకల నిర్వహణ వంటి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జాతర పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.రాజకీయాలకు అతీతంగా జాతర ప్రాధాన్యత పెంచేలా కృషి చేయాలని, పాలకవర్గ సభ్యులు సేవకులుగా పనిచేయాలని, అందరూ టీమ్‌వర్క్‌తో ముందుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు.

## ప్రజాప్రతినిధులకు, పార్టీ శ్రేణులకు, నియోజకవర్గ నాయకులకు, సర్పంచులకి ఆహ్వానం

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 25..**

గౌరవ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వ సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి. టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పర్యటన వివరాలు.తొర్రురు పట్టణం.. ఉదయం : 10:00 గంటలకు తొర్రురు పట్టణంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించనున్నారు.. ఉదయం : 10:30 గంటలకు తొర్రురు పట్టణంలో ని వివిధ వార్డులలో పలు అభివృద్ధి పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేయనున్నారు.. ఉదయం : 11:30 గంటలకు తొర్రురు పట్టణంలోని పాలకేంద్రం నుండి తీళి కన్వెన్షన్ వరకు భారీ బైక్ ర్యాలీ లో పాల్గొననున్నారు.. మధ్యాహ్నం : 12:00 గంటలకు అన్నారం రోడ్డులో ఉన్న తీళి కన్వెన్షన్ హాల్ లో మున్సిపల్ ఎన్నికల సంన్నాహక సమావేశంలో పాల్గొననున్నారు..

# అగ్రంపహాడు సమ్మక్క జాతర లో భక్తుల మొక్కులు

**కేశ ఖండన లో అదనపు , వసూళ్లు**

**ఆత్మకూర్ ప్రభాతవార్త జనవరి 25**

ఆత్మకూరు మండలం అగ్రంపహాడు సమ్మక్క జాతర ప్రారంభం కావడంతో భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి సమ్మక్క సారలమ్మల కు పూజలు చేస్తున్నారు సమ్మక్క సారలమ్మ తల్లులకు కొబ్బరికాయలు కొట్టి బెల్లం నైవేద్యంగా సమర్పిస్తున్నారుఅలాగే కోరిన కోర్కెలు ఈడేర్చిన సమ్మక్క తల్లికి భక్తులు తమ పిల్లల పుట్టు వెంట్రుకలను ఇస్తున్నారు తమ పిల్లల కేశఖండనమును సమర్పించే భక్తులు సమ్మక్క సారల అమ్మలను చల్లంగా చూడాలని కోరుకుంటున్నారు కేశఖండనానికి డబ్బులు వసూలుభక్తులు అత్యంత ప్రీతిపాత్రంగా కొలిచే సమ్మక్క సారలమ్మ తల్లులకు కేశఖండనానికి భక్తులు 40 రూపాయలు దేవాదాయ శాఖకు చెల్లిస్తున్నారు. దేవాదాయ శాఖకు 40 రూపాయలు ఇస్తేనే టోకెన్ జారీ చేస్తున్నారు. ఈ టోకెన్ తీసుకొని కేశఖండన స్థలానికి వెళ్లిన భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.భక్తుల నుంచి కేశఖండనం చేసే వ్యక్తులు 200 రూపాయలు వసూలు చేస్తున్నారనీ భక్తులు ఆరోపించారు. అదనంగా 200 రూపాయలు వసూలు చేయడంతో భక్తులు ఇవ్వలేకపోతున్నారు కేశఖండనానికి 40 రూపాయలు దేవాదాయ శాఖకు ఇస్తున్నామని తదుపరి రూ. 200 మీకెందుకు ఇవ్వాలని కేశఖండనం చేసే వ్యక్తులను భక్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంలో దేవాదాయశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని భక్తులు ఆరోపించారు కేశఖండనకు అదనంగా 200 రూపాయలు భక్తులను ముక్కు పిండి వసూలు చేస్తున్నారని పలు గ్రామాల



నుంచి వచ్చిన భక్తులు వాపోయారు. భక్తుల నుంచి అధికంగా వసూళ్లను నిలిపివేయాలని పలు గ్రామాల నుంచి ప్రజలు దేవాదాయ శాఖ ఇతర అధికారులను కోరుతున్నారు.

## అగ్రంపాడు సమ్మక్క-సారలమ్మ జాతర చైర్మన్‌గా వంచ రంగారెడ్డి ప్రమాణ స్వీకారం

**ఆత్మకూరు: ప్రభాతవార్త జనవరి 25**



పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని మినీ మేడారంగా పేరుగాంచిన అగ్రంపాడు సమ్మక్క-సారలమ్మ జాతర కమిటీ చైర్మన్‌గా వంచ రంగారెడ్డి నూతనంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వంచ రంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. సమ్మక్క-సారలమ్మ జాతర నిర్వహణలో సంప్రదాయాలు, భక్తుల సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.నూతన చైర్మన్ వంచ రంగారెడ్డి మాట్లాడుతూ జాతరను మరింత వైభవంగా, క్రమబద్ధంగా నిర్వహించి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విజ్ఞానం ప్రకృతిని కాపాడేలా ఉండాలి

**ప్రకృతి వైద్య సలహాదారు అప్పారావు**

**బీబీనగర్, జనవరి 25 ప్రభాతవార్త**

:విజ్ఞానం అనేది ప్రకృతిని నాశనం చేయడం కాకుండా ప్రకృతిని కాపాడేలా ఉండాలి అని ప్రకృతి వైద్య సలహాదారు అప్పారావు తెలిపారు. మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్డమ్ గ్రామర్ హైస్కూల్లో ఆదివారం విజ్ఞాన ప్రదర్శనను, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి జీవిత కాలంలో కోరుకునేవి ఆరోగ్యం, ఆర్థిక, ఆనందం అని అన్నారు. మనిషి ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా సాధించగలడని అన్నారు. సైన్స్ రెండు రకాలని వ్యాపార సైన్స్, సహజ సైన్స్ అని విజ్ఞానం మానవజాతిని కాపాడేందుకు ఉపయోగపడాలని తెలిపారు. ప్రాణాధారమైన గాలినీరు ఆహారం కలుషితం కాకుండా చూసుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉన్నదని తెలిపారు. శాస్త్ర సాంకేతికత మానవాళికి అవసరమే కానీ అది ప్రకృతి విధ్వాసం చేయకుండా ఉండాలని చెప్పారు. ప్రకృతికి దగ్గరగా ఉన్న జీవజాతులు సంతోషంగా ఉండగా ప్రకృతికి దూరంగా ఉన్న మానవాళి ఎన్నో బాధలకు లోనవుతున్నారని తెలిపారు. కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ ఆర్. పల్లవి గుప్తా రెడ్డి మాట్లాడుతూ ఇంద్రియానమ్ నయనం ప్రధానం అనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి పరీక్ష శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ కె.వి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం శాస్త్ర సాంకేతికత, ఆరోగ్యం, మన సంస్కృతి, జానపద కళలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం కొరకు గత 33 సంవత్సరాలుగా పాఠశాలలో సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ బిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకంలో ఉన్న విషయాలు కాకుండా ప్రాక్టికల్ గా అవగాహన కల్పించడం కోసం సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో రాహుల్ ఎడ్యుకేషన్ సొసైటీ డైరెక్టర్ నాగలక్ష్మి ్మ, సైబర్ ఇన్చార్జ్ రామ్ కిషోర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవాని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయండి సహకరిస్తా

**.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**

**వలిగొండ జనవరి 25 ప్రభాతవార్త:**

గ్రామాభివృద్ధికి పార్టీలకతీతంగా, కలిసికట్టుగా పనిచేయండి సహకారం అందిస్తానని భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మాందాపురం గ్రామంలో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మహిళా శక్తి భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసాం. అదేవిధంగా మండలంలోని 14 గ్రామపంచాయతీలలో పది లక్షల రూపాయలతో మహిళా శక్తి భవనాలు నిర్మిస్తున్నాం సర్పంచులు శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు

## వృద్ధులకు నిత్యావసర సరుకులు పంపిణీ...

**తొర్రూరు జనవరి 25 ప్రభాతవార్త**

డివిజన్ కేంద్రంలోని లయన్స్ క్లబ్ భవనంలో సోమవారం అనాథ వృద్ధుల ఆదరణ దినోత్సవ సందర్భంగాబాలవికాస ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు నిత్యవసర సరుకులు, బట్టలు పంపిణీ చేశారు. అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెనడా దేశానికి చెందిన బేతిన హాజరయ్యారు..50 మంది అనాథ వృద్ధులకు బియ్యం, నిత్యవసర



సరుకులు, బట్టలు, బెడ్ షీట్లు పంపిణీ చేశారు బాలవికాస ప్రోగ్రాం డైరెక్టర్ లతా మాట్లాడుతూ ఎంతోమంది ధర్మదాతల సహాయంతో కొడుకులు బిడ్డలు లేని నిరుపేదలుగా ఉన్న వృద్ధులను చేరదీసి ఈ సహాయాన్ని అందించడం జరిగిందని, బాలవికాస పనిచేసే 28 గ్రామాల నుండి అనాథ వృద్ధులకు సహాయం చేయడం జరిగిందని, దాతలు 50 మందికి లక్ష 75 వేల రూపాయల సహాయం అందించారని తెలిపారు. రియాల్టర్ బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ అనాథ వృద్ధులకు భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా దాతలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామ్ నర్సయ్య, సెక్రటరీ రవీందర్ రెడ్డి,ఓంకార్ జ్యువెలర్స్ రాధాకృష్ణ,గుర్తురు సర్పంచ్ విస్సంపల్లి కవిత బాలకృష్ణ,ఎన్నమనేని శ్రీనివాసరావు, శ్రీమాతా ఆయిల్ నిర్వాహకులు రేపూరి శ్రీధర్, ఆస్మా రావుల అనిల్, పెద్దగాని వెంకన్న, సెంటర్ మేనేజర్ వై.రమ,మెయిన్ కోఆర్డినేటర్ ఎం.రమ,జె.శైలజ, శోభారాణి, ఎం.సరిత, బాలవికాస మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యురాలు మునిగంటి సరితకు ఘన సన్మానం

**ఇనుగుర్తి, జనవరి 25 ప్రభాతవార్త**

ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు మునిగంటి సరితను తెలంగాణ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ రాష్ట్ర సంఘం




హైదరాబాదులో ఆదివారం ఘనంగా సన్మానించింది. రాష్ట్రంలోని స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన ప్రజాప్రతినిధుల సన్మానంలో భాగంగా సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములవాడ మదనమోహన్, చొల్లేటి కృష్ణమాచారిలతో కలిసి మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి చేతుల మీదుగా సరితకు శాలువా కప్పి మెమొంటో అందజేసి గౌరవించారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ.. రాష్ట్ర సంఘం సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సరిత భర్త, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నేత మునిగంటి రాజు చారి తదితరులు ఉన్నారు.

## ఎంపీడీవో హెచ్చరిక !

### గడువు ముగుస్తుంది పదవులు పోతాయి.

**గీసుగొండ ప్రభాతవార్త.**

గ్రామపంచాయతీ బరిలో పోటీ చేసిన ప్రతి వ్యక్తి ఖర్చుల వివరాలు తెలియజేయాలని ఎన్నికలు నిర్వహించిన 45 రోజులలోపు చూపెట్టాలని ఎలక్షన్ కమిషన్ తెలిపింది. సర్పంచి ,వార్డ్ నెంబర్లు ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన టైం లో తెలుపకపోతే వారి యొక్క పదవులు కోల్పోవాల్సి వస్తుందని ,మిగతావారు మూడు సంవత్సరముల వరకు పోటీ చేసే అర్హతను కోల్పోతారని కమిషన్ తెలిపింది.గెలుపొందిన సర్పంచులు 5వేల పైన ఓటర్లు ఉన్న గ్రామాలలో 2, 50 ,000 వేలు వార్డు నెంబర్లు 50,000 అదేవిధంగా ఐదువేల కన్న తక్కువ వోటర్ లు ఉన్నచోట 1,50,000 వార్డు నెంబర్లు 30 వేలు ఖర్చులు ఎలక్షన్ కమిషన్కు చూపాలని దీనిని 45 రోజులు లోపు వివరించాలని లేనియెడల వారి పదవులు కోల్పోవాల్సి వస్తుందని ,మూడు సంవత్సరముల వరకు ఎన్నికల బరిలో నిలిచే అవకాశం ఉండదని తెలిపింది.ఇప్పటివరకు గీసుగొండ మండలంలో ఖర్చుల వివరాలు చూపడానికి వెనుకంజ వేస్తున్నారు. 73 మంది సర్పంచులకు కాను 45 మంది ,435 మంది వార్డు సభ్యులకు గాను 100 మంది మాత్రమే వివరాలు తెలియజేశారు. మిగతావారు తెలియపరచలేదు . ఎలక్షన్ కమిషన్ నిర్ణయాను సారం సరైన టైంలో తెలుపకపోతే పదవులు కోల్పోయే అవకాశం ఉంటుంది , అందువల్ల త్వరితగతిన వివరాలు తెలియజేయాలని గీసుగొండ ఎంపీడీవో కృష్ణవేణి విజ్ఞప్తి చేశారు.

## కేయూలో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 25 ప్రభాతవార్త :**

వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని కాకతీయ విశ్వవిద్యాలయం నేడు సెనేట్ హాలులో స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి ఆధ్వర్యంలో పోటీలను విజయవంతంగా



నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు“వందేమాతరం – భారత గౌరవం” అనే అంశంపై వ్యాస రచన మరియు వక్తృత్వ పోటీలను విశ్వవిద్యా లయం నిర్వహించింది. తక్కువ సమయంలో సమాచారం అందినప్పటికీ, వివిధ విభాగాల నుంచి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని క్యాంపస్‌లోని దేశభక్తి చైతన్యభరితమైన వాతావరణాన్ని ప్రతిబింబించారు. భారత జాతీయ గీతమైన వందేమాతరం యొక్క చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతపై పోటీదారులు తమ లోతైన అవగాహనను వ్యక్తపరచడం ద్వారా జాతీయ వారసత్వాన్ని గౌరవించే విశ్వవిద్యాలయ సంకల్పాన్ని స్పష్టంగా చూపించారు. ఈ పోటీల్లో విజేతలను ఈనెల 26న నిర్వహించనున్న ఘనమైన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అధికారికంగా ప్రకటించి బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ బహుమతి ప్రదాన కార్యక్రమం విశ్వవిద్యాలయ ప్రధాన జెండా ఆవిష్కరణ స్థలంలో గౌరవనీయ ఉపకులపతి, రిజిస్ట్రార్ సమక్షంలో నిర్వహించబడుతుందన్నారు.

## సర్పంచ్ శోభన్ కు ఘన సన్మానం

**ఇనుగుర్తి, జనవరి 25 ప్రభాతవార్త**

రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్నూరు కాపు సర్పంచుల సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్, పెద్ది పెంటయ్య, రాజ్యసభ సభ్యులు కేశవరావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు మరియు మాజీ ఎమ్మెల్యే దానం నాగేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ... మున్నూరు కాపుల ఐక్యతను చాటుతూ గెలిచిన ప్రతి సర్పంచ్ గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్నికల్లో గెలిచిన సర్పంచులను సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా అయ్యగారిపల్లి సర్పంచ్ మలిశెట్టి శోభన్‌ను ప్రత్యేకంగా సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీత, సర్పంచ్ శోభన్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో సన్మానించిన రాష్ట్ర కమిటీకి, కుల బాంధవులకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కుల ఐక్యత కోసం, ప్రజా సేవ కోసం అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కుల సోదరులు పాల్గొన్నారు. చివరగా, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులు

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 25 ప్రభాతవార్త :**

జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్, టెక్నాలజీ కళాశాలకి చెందిన ఎన్ఎస్ఎస్



వాలంటీర్లు విశిష్ట ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం ఐటీ విద్యార్థి పి.సాయికుందన్, తృతీయ సంవత్సరం ఈసీఈ విద్యార్థి టి. కార్తిక్ వ్యాస రచన పోటీల్లో వరుసగా ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించారు. అలాగే, తృతీయ సంవత్సరం ఈఈఈ విద్యార్థి ఏ.వినయ్ చిత్రలేఖన పోటీలో ప్రథమ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో విజేతలకు అదనపు కలెక్టర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు.

## కేయూ పురుషుల జట్టు ఎంపిక

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 25 ప్రభాతవార్త :**



కాకతీయ యూనివర్సిటీ సౌత్ జోన్ ఇంటెర్ యూనివర్సిటీ పురుషుల జట్టును ఎంపిక చేసినట్లు క్రీడా కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మైసూర్ లోని జేఎస్ఎస్ యూనివర్సిటీలో జరిగే పోటీలలో ఈ జట్టు పాల్గొంటుందని వారు తెలిపారు.

## విబిజి రాంజీ పథకం పై చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టండి

### మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు

**నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త :**

విబిజి రాంజీ (వికసిత్ భారత్ రోజ్ గార్) అజీవిక మిషన్ గ్రామీణ పథకం పై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని బిజెపి శ్రేణులు తిప్పికొట్టాలని నేలకొండపల్లి మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోపాగర్తి సుధాకర్ మాట్లాడుతూప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో విబిజి రాంజీ (వికసిత్ భారత్ రోజ్ గార్) అజీవిక మిషన్ గ్రామీణ్ పథకం 2005 చట్టం పార్లమెంట్ లో ఆమోదం పొందినందుకు బిజెపి మండల కమిటీ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ చట్టం ఉపాధి కార్మికులకు ఒక వరం అన్నారు. ఈ పథకం ద్వారా ఉపాధి కార్మికులకు 125 రోజులు ఉపాధి హామీ పని లభిస్తుందని అన్నారు, అంతేకాక, నిర్ణిత సమయంలో పని కల్పించనప్పుడు నిరుద్యోగ భత్యం అందించే నిబంధనను మరింత బలోపేతం చేశారన్నారు. వేతనాలు ఆలస్యంగా చెల్లిస్తే అదనపు పరిహారం చెల్లించే నిబంధన ఉంటుందని చెప్పారు. ఈ చట్టం కింద 50 శాతం పనులు నేరుగా అమలు అయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ చట్టం ద్వారా చెరువులు పాఠశాలలు, ఆస్పత్రులు,అంగన్వాడీలు , రోడ్లు, కాల్వలు, షెడ్లు, ఇతర అవసరమైన మౌలిక సదుపాయల నిర్మాణ పనులు చేపట్టనున్నారని చెప్పారు. ఇంకా ఈ చట్టం వ్యవసాయ అవసరాలను కూడా పరిగణలోకి తీసుకుంటుందని, 125 రోజుల ఉపాధికి హామీ ఇస్తూనే ఆయా రాష్ట్రాలను బట్టి పంట సమయంలో సంవత్సరంలో 60 రోజుల కాలానికి పథకం సంబంధిత పనులను నిలిపి వేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించారన్నారు. ఈ పథకం పై ప్రతి పక్షాలు చేస్తున్న దుశ్చప్రచారాన్ని బూత్ స్థాయిలో ప్రతీ కార్యకర్త తిప్పికొట్టా లని, వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్ర మంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, కన్వీనర్, కోకన్వీనర్, సూరేపల్లి జ్ఞానరత్నం, కొదమగండ్ల స్వామిదాస్, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, కొండా హర్షవర్ధన్, కాశంగి వెంకటేశ్వర్లు , పిట్టల సూరిబాబు, కందరబోయిన గోపి, దేశబోయిన వేణుబాబు, తదితరులు పాల్గొన్నారు.